

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 178 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 6 నవంబర్ 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## బీఆర్ఎస్, కాంగ్రెస్ అభివృద్ధిపై

# చర్చకు సిద్ధమా?

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్..!
- బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిపై, కాంగ్రెస్ అభివృద్ధికి చర్చకు సిద్ధమా?
- జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ సెంటర్, అసెంబ్లీ, గాంధీభవన్ ఎక్కడికి రమ్మన్నా వస్తామని చర్చకు సిద్ధమా?
- కేసీఆర్ హయాంలో ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించాం
- రేవంత్ ప్రభుత్వం కొత్తగా ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టింది
- రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా?

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిపై, కాంగ్రెస్ అభివృద్ధికి చర్చకు సిద్ధమా..? జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ సెంటర్, అసెంబ్లీ, గాంధీభవన్ ఎక్కడికి రమ్మన్నా వస్తామని చర్చకు సిద్ధమా ? అంటూ - మిగతా3లో

# భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు తాకట్టు

- జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనార్టీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు
- జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోంది
- కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదు
- ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది..
- ఈ విషయాన్ని కవిత చెప్పారు
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి



హైదరాబాద్

బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనార్టీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం సీఎంను కలిశారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సీఎం సానుకూలంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుందని పాస్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు తాకట్టుపెట్టారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోంది. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి - మిగతా3లో



## ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ

- ఇది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జరుగుతోందని అనుమానిస్తున్నాం.
- హర్యానాలోని మా అభ్యర్థులు.. ఏదో తప్పు జరిగిందంటూ ఫిర్యాదులు విరివిగా చేశారు.
- కాంగ్రెస్ విజయాన్ని బీజేపీ విజయంగా మార్చేందుకు ఒక ప్రణాళికను అమలు చేశారు
- హర్యానాలో 25 లక్షల ఓట్లు చోరీ అయ్యాయి



## ఓట్ల చోరీతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కుటిల యత్నం

- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ
- బీహార్‌లో మహిళలు సహా 65 లక్షల మంది ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు
- దేశంలో ప్రస్తుత ఎన్డీయే పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోంది

# దేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఇదే



**లోక్ తక్ సరస్సును పర్యాటక అభివృద్ధిపై ఆరా తీసిన కేంద్ర మంత్రి**

**తేలియాడే జాతీయ ఉద్యానవనం లోక్ తక్ సరస్సును సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

హైదరాబాద్

మణిపూర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రపంచంలోనే తేలియాడే జాతీయ ఉద్యానవనంగా పేరొందిన లోక్ తక్ సరస్సు ను సందర్శించారు. ఈ సరస్సు ఆద్యంతం పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి బోట్ ఎక్కి అరగంటపాటు తిరిగారు. ఈ సరస్సు విశేషాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు 48 కి.మీల దూరంలోనున్న బిష్ణుపూర్ జిల్లాలో ఈ లోక్ తక్ సరస్సు ఉంది. భారత దేశంలోనే అతిపెద్ద మంచి నీటి సరస్సు ఇది. 250 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఫుందిస్ అని పిలువబడే తేలియాడే దీవులవల్ల ఈ లోక్ తక్ సరస్సు ప్రసిద్ధి చెందింది. - మిగతా3లో



## భారత్ అణు పరీక్షలు?

## పాక్‌కు దబిడి దిబిడే!


- అణు పరీక్షలపై అమెరికా నిర్ణయం దరిమిలా..
- భూగర్భంలో అణు పేలుళ్లకు సన్నాహాలు
- 1998లో పోఖ్రాన్‌లో ఐదు అణు పేలుళ్లు
- అణు శక్తి కలిగిన దేశాల జాబితాలో భారత్
- సామర్థ్యాన్ని పెంచనున్న థర్మో న్యూక్లియర్ బాంబులు



## జనవరిలో గగన్‌యాన్ పరీక్ష.. 2035 నాటికి స్పేస్ ల్యాబ్

- జనవరిలో గగన్‌యాన్ ప్రాజెక్టు సంబంధించిన పరీక్ష
- అంతరిక్షంలోకి మానవులను పంపాలని ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే.
- ఈ ప్రయోగాన్ని 2027లో చేపట్టాలన్న సంకల్పంతో ఉన్నం

# జోరు.. టాప్ గేరు!




- జూబ్లీహిల్స్‌లో స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండా
- ఉప ఎన్నిక వేళ దూసుకెళ్తున్న మూడు ప్రధాన పార్టీలు
- కార్నర్ మీటింగ్‌లు, పాదయాత్రలు, కరపత్రాల పంపిణీ
- గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్‌మెంట్లు, పార్కుల్లో ప్రచారం

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తేదీ సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంలో గేరు మార్చాయి. వీధులన్నీ రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలతో హోరెత్తుతున్నాయి. ఈ ఉప ఎన్నికను మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఎలాగైనా ఈ సీటు దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. స్థానిక సమస్యలే ఎజెండాగా ప్రచారం చేస్తున్నాయి. బీజేపీ నుంచి తెలుగు రాష్ట్రాలతో పాటు, జాతీయ స్థాయి నాయకులు, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వీధివీధిలో పాదయాత్రలు నిర్వహిస్తూ, ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుస్తున్నారు. తమ అభ్యర్థకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్‌లతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుండగా, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు - మిగతా3లో



## మరికాసేపట్లో బీహార్ పోలింగ్

- తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం
- 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్
- ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది.
- ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి

# అందుకే మంత్రి పదవి రాలేదు

- కొన్ని సమీకరణాల వల్ల తనకు మంత్రి పదవి రాలేదు
- "గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాం
- తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత అభివృద్ధి జరగలేదు
- గత ప్రభుత్వ హయాంలో పనికిరాని పథకాల వల్ల తెలంగాణ ప్రజలపై భారాన్ని మోపారు

హైదరాబాద్

తాను మంత్రి పదవి ఆశించిన మాట వాస్తమేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. కొన్ని సమీకరణాల వల్ల తనకు మంత్రి పదవి రాలేదని చెప్పారు. సెక్రటేరియట్‌లో బుధవారం ఉదయం ప్రభుత్వ సలహాదారుగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను - మిగతా3లో



# భారత్ అణు పరీక్షలు? పాక్‌కు దబిడి దిబిడే!



ప్రపంచం మళ్లీ అణు యుగం అంచున నిలబడి ఉంది. మూడు దశాబ్దాల సైలెన్స్ తర్వాత.. అణు పరీక్షల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమెరికా మళ్లీ అణు పరీక్షలు చేయబోతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. 1992 తర్వాత మొదటిసారి అమెరికా తన భూగర్భంలో అణు పేలుళ్లకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయం కేవలం ఒక పరీక్ష కాదు.. ఇది వరల్డ్ న్యూక్లియర్ బ్యాలెన్స్‌ను కదిలించే సంకేతం. ఈ ప్రకటనతో ప్రపంచ శక్తుల మధ్య ఒక కొత్త పోటీ మొదలైంది. రష్యా ఇప్పటికే సముద్రం అడుగున అణు శక్తితో నడిచే డ్రోన్‌ను పరీక్షించింది. చైనా తన కొత్త ఆర్బిట్ బాంబుల వ్యవస్థను ప్రదర్శించింది. ఇలా అణు శబ్దం ప్రపంచాన్ని మళ్లీ చుట్టేసిందనే చెప్పాలి. ఇక ఈ పరిణామాల మధ్య ఒక ప్రశ్న మెల్లగా భారత్ వైపు తిరుగుతోంది. పోఖ్రాణ్ ఎడారిలో ఎన్నో ఏళ్ల క్రితం జరిపిన అణు పేలుళ్ల తర్వాత భారత్ స్వచ్ఛందంగా పరీక్షలను ఆపింది. కానీ ఇప్పుడు ప్రపంచం మళ్లీ అణు బీభత్సం దిశగా వెళ్తుంటే, భారత్ కూడా తన పాత శక్తిని మళ్లీ నిరూపించుకోవాలా అనే ఆలోచనలో ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**పొరుగు దేశాల బాటలో..**

నిజానికి భారత్ సరిహద్దుల్లో రెండు అణు నీడలు ఉన్నాయి. పాకిస్తాన్ కూడా అమెరికా సాయంతో బాంబులను పెంచుకుంటోంది. చైనా భారీ హైడ్రోజన్ బాంబులతో ముందుకు సాగుతోంది. ఇదే సమయంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత్‌కు ఒక అవకాశమా, లేక ప్రమాదమా అనే ప్రశ్న వినిపిస్తోంది. 1998లో పోఖ్రాణ్ ఇసుకల కింద జరిగిన ఆ ఐదు అణు పేలుళ్లు ప్రపంచాన్ని ఒక్కసారిగా షాక్‌కు గురిచేశాయి. ఇక భారత్ అణు శక్తి ఉన్న దేశాల జాబితాలో చేరింది. కానీ ఆ విజయం వెంటనే ఒక వివాదం మొదలైంది. హైడ్రోజన్ బాంబు పరీక్ష పూర్తిగా సక్సెస్ కాలేదని శాస్త్రవేత్త సంతానం ప్రకటించారు. ప్రయోగించిన బాంబు దాదాపు 10 నుంచి 15 కిలోటన్నుల శక్తిని మాత్రమే విడుదల చేసిందని చెప్పారు. కానీ అప్పటి అణు విభాగం చైర్మన్ రాజగోపాల చిదంబరం మాత్రం ఈ పరీక్షలు సక్సెస్ అయ్యాయని చెప్పడం వివాదానికి కారణమైంది. ఆ తర్వాత ప్రపంచంలోని భూకంప కేంద్రాలు పంపిన సైజ్మిక్ డేటా కూడా అనేక అనుమానాలు రేపింది. అధికారికంగా భారత్ ప్రకటించిన 58 కిలోటన్నుల శక్తి కంటే చాలా తక్కువ శక్తి గుర్తించబడింది. ఈ వాదనలతో పోఖ్రాణ్ పరీక్ష ఒక మిస్టరీగా మిగిలిపోయింది. ఇప్పుడా మిస్టరీ గురించి చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది.

**ఇండియా దగ్గర 180 వార్‌హెడ్లు?**

ఇటు ట్రంప్ కొత్త అణు పరీక్ష సందేశాలతో ప్రపంచం మారుతోంది. రష్యా కొత్త అణు శక్తి యంత్రాలను పరీక్షిస్తుండగా.. చైనా అంతరిక్షం నుంచి దాడి చేయగల %ఖీుదీు% వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. పాకిస్తాన్ తన చిన్న టాక్టికల్ బాంబులను పెంచుకుంటోంది. దీంతో ఇండియా కూడా ఈవైపుగా అడుగులు వెయ్యాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండియా దగ్గర అణు నిల్వలు దాదాపు 180 వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా. పాకిస్తాన్ దాదాపు 170కి చేరింది. చైనా దగ్గర ఇప్పటికే 600కి పైగా ఉండగా.. 2030 నాటికి ఈ సంఖ్య వెయ్యికి చేరవచ్చని అంచనా. ఈ నంబర్ గేమ్ మధ్య భారత్ తన అణు వ్యూహాన్ని కొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. ఇటు మళ్లీ అణు పరీక్షలు చేయడం ద్వారా భారత్ తన థర్మో న్యూక్లియర్ బాంబులను పూర్తిగా ధృవీకరించుకోవచ్చు. ఈ పరీక్షలు భారత్ సామర్థ్యాన్ని పెంచుతాయని.. నో ఫస్ట్ యూజ్ విధానాన్ని మరింత బలపరుస్తాయని నిపుణులు అంటున్నారు.

**అంతర్జాతీయంగా ప్రమాదకరం?**

అయితే మరికొందరు శాస్త్రవేత్తల మాట వేరేలా ఉంది. కొత్త పరీక్షలు అవసరం లేవని కొందరు సైంటిస్టులు అంటున్నారు. 1998లో సేకరించిన డేటా, కంప్యూటర్ సిమ్యులేషన్లు చాలని వారు నమ్ముతున్నారు. కొత్త పరీక్షలు భారత్‌కి అంతర్జాతీయంగా ప్రమాదకరమని, అమెరికాతో ఉన్న అణు ఒప్పందం కూడా ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఇప్పటికీ %జుదీ% ఒప్పందాన్ని ఆమోదించలేదు. చైనా కూడా ఆ ఒప్పందాన్ని పూర్తిగా అంగీకరించలేదు. భారత్, పాకిస్తాన్ కూడా దానిపై సంతకం చేయలేదు. ఇటు ఒప్పందాన్ని ముందుగా అంగీకరించిన రష్యా తన మద్దతును వెనక్కి తీసుకుంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ అణు నియంత్రణ వ్యవస్థ బలహీనపడుతోంది. ఒకవేళ అమెరికా పరీక్షలు మొదలుపెడితే.. రష్యా, చైనా కూడా అదే పని చేస్తాయి. అప్పుడు భారత్ మౌనం పాటిస్తే, వ్యూహాత్మకంగా వెనుకబడే అవకాశం ఉంది.

**కొత్త యుగానికి ఆరంభం**

ఈ పరిస్థితుల్లో భారత్ ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి.. తన సైలెన్స్‌ను కొనసాగిస్తూ.. డిప్లమసీ ద్వారా శాంతిని కాపాడటం. ఇంకొకటి, ఈ కొత్త ప్రపంచ అణు పోటీని ఉపయోగించి, తన అణు శక్తిని తిరిగి నిరూపించుకోవడం. ఇందులో భారత్ ఏం చేస్తుందో ఇప్పటికైతే చెప్పలేం కానీ.. ఎడారి రాత్రి నిశ్శబ్దంలో మాత్రం ఎక్కడో గాలి కదిలినట్టు ఉంది. ప్రపంచం మొత్తం ఒక నిర్ణయం కోసం ఎదురు చూస్తోంది. అమెరికా, రష్యా, చైనా తమ సన్నాహాల్లో బిజీగా ఉండగా.. భారత్‌కు తన సొంత లెక్కలున్నాయని అర్థమవుతోంది. ఒకవేళ ఈ సారి పోఖ్రాణ్ మళ్లీ ప్రకంపన రేపితే.. అది కేవలం ఒక పరీక్ష కాదు, అది కొత్త యుగానికి ఆరంభం అవుతుంది. అణు బాంబు శబ్దం మళ్లీ వినిపిస్తే, అది చరిత్రలో మరో సారి ప్రపంచాన్ని మార్చే క్షణం అవుతుంది. ట్రంప్ తీసుకున్న నిర్ణయం.. ఒక సంకేతం...! ఆ సంకేతం భారత్‌కు భవిష్యత్తును నిర్ణయించే పిలుపు కావచ్చు.. కాకపోవచ్చు కూడా.. నిర్ణయమంత కేంద్ర పెద్దల చేతుల్లోనే ఉందండి..!

# ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఓటు చోరీ ఆరోపణలతో పాటు 'హెచ్' ఫైల్స్‌ను బహిర్గతం చేశారు. హర్యానాలో 25,41,144 లక్షల ఓటు చోరీ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. 'మా దగ్గర 'హెచ్' ఫైల్స్ ఉన్నాయి. రాష్ట్రంలో ఓటు చోరీ ఎలా జరిగిందో దానిలో ఉంది. ఇది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జరుగుతోందని అనుమానిస్తున్నాం. హర్యానాలోని మా అభ్యర్థులు.. ఏదో తప్పు జరిగిందంటూ ఫిర్యాదులు విరివిగా చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపించిన రాహుల్ .. కాంగ్రెస్ విజయాన్ని బీజేపీ విజయంగా మార్చేందుకు ఒక ప్రణాళికను అమలు చేశారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల ఓట్లు చోరీ అయ్యాయని, ఇందులో 5.21 లక్షల నకిలీ ఓటర్లు, 93,174 చెల్లని ఓటర్లు, 19.26 లక్షల బల్క్ ఓటర్లు ఉన్నారని రాహుల్ పేర్కొన్నారు. తాను చెబుతున్న దానికి 100 శాతం రుజువు ఉందని, వారు కాంగ్రెస్ విజయాన్ని ఓటమిగా మార్చడానికి వ్యవస్థాగత తారుమారుకు పాల్పడ్డారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల మంది నకిలీ ఓటర్లు అని విలేకరుల సమావేశంలో రాహుల్ తెలిపారు. తన బృందం 5.21 లక్షల నకిలీ ఓటరు నమోదులను బయటపెట్టిందని, హర్యానాలో ప్రతి ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు నకిలీవారున్నారు. ఓటరు జాబితాలో వ్యత్యాసాలను చూపించే స్లయిడ్‌లను రాహుల్ ప్రదర్శించారు. ఓటు చోరీ కోసం బ్రెజిలియన్ మోడల్ వాడారని ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను అణిచివేసేందుకు బీజేపీ ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్‌ను నిర్వహిస్తోందని రాహుల్ ఆరోపించారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ హర్యానాలో కాంగ్రెస్ విజయాన్ని సూచించాయని గుర్తుచేశారు. హర్యానా చరిత్రలో తొలిసారిగా, పోస్టల్ బ్యాలెట్లు వాస్తవ ఓట్లతో సరిపోలలేదని, ఇది ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదని, కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఓటమిగా మార్చడానికి ఒక ప్రణాళికను అమలు చేశారని రాహుల్ ఆరోపించారు. అయితే ఎన్నికల కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ వాదనలను తోసిపుచ్చాయి. రాష్ట్ర ఓటర్ల జాబితాకు వ్యతిరేకంగా "సున్నా అప్పీళ్లు" దాఖలు అయ్యాయన్నారు.

# ఎస్ఐఆర్‌ను మీరు సపోర్ట్ చేస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా




**న్యూఢిల్లీ:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పును బీజేపీ తారుమారు చేసిందని, 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది ఆయన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. హర్యానాలో ఓటర్ల జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని వివరించింది. హర్యానా ఎన్నికల ఫలితాన్ని బీజేపీ చోరీ చేసిందని, గెలుపు కోసం ఎన్నికల కమిషన్‌తో ఆ పార్టీ కుమ్మక్కయిందని రాహుల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈసీ తాజా వివరణ ఇచ్చింది. హర్యానాలో కాంగ్రెస్‌కు దక్కాల్సిన అద్భుత విజయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడం ద్వారా 'ఆపరేషన్ సర్కార్ చోరీ' జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఎన్నికల కమిషనర్లు బీజేపీతో కుమ్మక్కయ్యారని అన్నారు. దీనిపై ఈసీ స్పందిస్తూ, 90 అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం 22 ఎలక్షన్ పిటిషన్లు మాత్రమే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపింది. బూత్‌లలో ఉన్న కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్ల పాత్రను ఈసీ నిలదీసింది. ఆ పార్టీ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నట్టు? ఓటరు ఎవరైనా అప్పటికే ఓటు వేసినట్టు అనుమానం వచ్చినా, ఓటరు ఐడెంటిటీపై అనుమానం వచ్చినా అప్పుడే అభ్యంతరం వ్యక్తి చేసి ఉండొచ్చని పేర్కొంది.

**ఎస్ఐఆర్‌పై మీ వైఖరి ఏంటి?**

పౌరసత్వ వెరిఫికేషన్‌తో పాటు డూప్లికేట్లను, చనిపోయిన వారిని, చిరునామా మార్చుకున్న ఓటర్లను తొలగించేందుకు చేపట్టిన ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సపోర్ట్ చేస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? అని ఈసీ ప్రశ్నించింది. కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తలేదని ప్రశ్నించింది. ఒకే పేరు పదేపదే రాకుండా నిరోధించేందుకు రివిజన్ జరిగినప్పుడు కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు అభ్యంతరం చెప్పి ఉండవచ్చని పేర్కొంది. అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకూ బిహార్‌లో ఎస్ఐఆర్ సమయంలో కూడా కాంగ్రెస్ ఎందుకు అప్పీల్ చేయలేకపోయిందో చెప్పాలని పేర్కొంది.

**రాహుల్ ఏమన్నారు?**

హర్యానాలో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, టాప్-5 ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పినప్పటికీ బీజేపీ గెలిచిందని న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ తెలిపారు. ఒక నియోజకవర్గంలో ఒక ఫోటోతో వంద ఓట్లున్నాయని, అనేక బూతులలో ఫేక్ ఓట్లున్నాయని, అక్రమాలు బయటకు రావద్దని ఎన్నికల సంఘం సీసీటీవీ ఫుటేజ్‌ను డిలీట్ చేసిందని ఆరోపించారు. బ్రెజిలియన్ మోడల్, యూపీ బీజేపీ ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, ఓటర్ల తొలగింపుతో హర్యానాలో గెలిచారని అన్నారు. యూపీ, హర్యానాలో వేల సంఖ్యల్లో డూప్లికేట్ ఓటర్లున్నారని, యూపీలో ఓటు వేసే వ్యక్తికి హర్యానాలో కూడా ఓటు ఉందని తెలిపారు. బిహార్‌లోనూ ఓట్ల చోరీ జరుగుతుందని, అక్కడ ఎన్నికల తరువాత ఓట్ల చోరీ అంశాన్ని బయటపెడతామని అన్నారు.

# జనవరిలో గగన్‌యాన్ పరీక్ష.. 2035 నాటికి స్పేస్ ల్యాబ్



**న్యూఢిల్లీ :** మానవరహిత గగన్‌యాన్ ప్రాజెక్టుకు చెందిన కీలక విషయాన్ని ఇస్రో చైర్మెన్ వీ నారాయణన్ వెల్లడించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు సంబంధించిన పరీక్షను జనవరిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతరిక్షంలోకి మానవులను పంపాలని ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రాకెట్‌లో ఆస్ట్రోనాట్లను అంతరిక్షంలోకి పంపాలని ఇస్రో భావిస్తున్నది. ఈ ప్రయోగాన్ని 2027లో చేపట్టాలన్న సంకల్పంతో ఉన్నట్లు ఇస్రో చీఫ్ నారాయణన్ తెలిపారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా అనేక పరీక్షలు జరుగుతున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. ఇప్పటికే ఆ మిషన్‌కు చెందిన సుమారు 8000 టెస్టులను నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సులో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. భూ కక్ష్యలోకి మానవులను పంపడానికి ముందు.. కనీసం మూడుసార్లు మానవరహిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన కీలక విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్‌కు చెందిన ఫస్ట్ మాడ్యూల్‌ను లాంచ్ చేయనున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. మొత్తం అయిదు మాడ్యూల్స్‌ను నింగిలోకి పంపనున్నారు. ఫైవ్ మాడ్యూల్ ఆర్బిటాల్ ల్యాబ్‌ను 2035లో ఆపరేషన్‌లోకి తీసుకున్నట్లు నారాయణన్ తెలిపారు. భారతీయ స్పేస్ స్టేషన్ కనీసం 52 టన్నుల బరువు ఉండనున్నది. ముగ్గురు లేదా నలుగురు వ్యోమగాములు ఉండే రీతిలో దీన్ని నిర్మిస్తున్నారు. స్వల్ప కాలం ఆరుగురు ఉండే రీతిలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు.

## మరికాసేపట్లో బీహార్ పోలింగ్



**పాట్నా :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్‌పైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11 మంది బీజేపీ కోటాకు చెందినవారు కాగా, ఐదుగురు జేడీ(యూ) మంత్రులు ఉన్నారు. ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

**అభ్యర్థులు, ఆసక్తికర పోరు**

ఈ ఎన్నికల్లో పలు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థి అరుణ్ కుమార్ షాతో పాటు, జన్ సురాజ్, జన్ తంత్రిక్ జనతాదళ్ అభ్యర్థులు కూడా బరిలో ఉండటంతో చతుర్ముఖ పోరు నెలకొంది. వైశాలి జిల్లాలోని రాఘోపూర్, తేజస్వి యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. ఇక్కడ ఆయన ఎన్డీయే అభ్యర్థి సతీశ్ యాదవ్‌ను ఢీకొంటున్నారు.పాట్నా రూరల్ పరిధిలోని మొకామా స్థానం, దులార్‌చంద్ యాదవ్ హత్య కేసు నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ జేడీ(యూ) నుంచి అనంత్ సింగ్, ఆర్జేడీ నుంచి వీణా దేవి పోటీ పడుతున్నారు. ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాలకు చెందిన వారు కావడంతో పోరు రసవత్తరంగా మారింది.ఈ ఎన్నికల్లో కళారంగానికి చెందిన ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్‌ను బీజేపీ దర్భంగా జిల్లాలోని అలీనగర్ నుంచి బరిలోకి దించింది. ఆమె ఆర్జేడీ అభ్యర్థి వినోద్ మిశ్రాతో తలపడుతున్నారు. మిథిలాంచల్ ప్రాంతంలో మైథిలికి ఉన్న ప్రజాదరణ ఆమెకు ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి. భోజ్‌పురి సూపర్ స్టార్ కేసరి లాల్ యాదవ్ సారన్ జిల్లాలోని ఛాప్రా నుంచి ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు.ఇక, లఖిసరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాంగ్రెస్ అభ్యర్థితో తలపడుతూ వరుసగా మూడో విజయంపై కన్నేశారు. బేగుసరాయ్‌లో బీజేపీ అభ్యర్థి కుందన్ కుమార్‌కు, కాంగ్రెస్‌కు చెందిన అమితా భూషణ్‌కు మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ కుల సమీకరణాలు కీలకం కానున్నాయి. పాట్నాలోని పట్టణ నియోజకవర్గమైన బకీపూర్‌లో బీజేపీ నేత నితిన్ నబిన్ మరోసారి పోటీ చేస్తున్నారు.

## ఓట్ల చోరీతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కుటిల యత్నం

బీహార్‌లో ఓట్ల చోరీకి పాల్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీయే కూటమి కుటిలయత్నం చేస్తున్నదని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్‌లో మహిళలు సహా 65 లక్షల మంది ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని విమర్శించారు. బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు పూర్తిగా ఓట్ల చోరీలో మునిగిపోయిందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వెస్ట్ చంపారన్ జిల్లాలో ఆమె ఇవాళ ప్రచారం నిర్వహించారు. వాల్మీకి నగర్, చన్‌పాటియాల్లో ఏర్పాటు చేసిన బహిరంగసభల్లో ప్రసంగించారు. దేశంలో ప్రస్తుత ఎన్డీయే పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోందని ప్రియాంకాగాంధీ విమర్శించారు. ఎన్డీయే తీరు చూస్తుంటే భవిష్యత్తులో దేశంలో అసలు ఎన్నికలు జరుగుతాయో, జరుగవోనని అనుమానంగా ఉందని ఆమె చెప్పారు.

## ట్రంప్‌కు కోలేకోలేని దెబ్బ పార్టీకి దక్కని ప్రాధాన్యం



**న్యూయార్క్ :** అమెరికాలో జరిగిన 2025 స్థానిక ఎన్నికల్లో డెమొక్రట్ పార్టీకి ఘన విజయం లభించింది. వర్జీనియా, న్యూ జెర్సీ గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ సిటీ మేయర్ రేసు సహా ముఖ్యమైన పోటీలలో డెమొక్రట్లు మొత్తం స్వీప్ చేశారు. ఇది రెండోసారి అధ్యక్షుడైన డొనాల్డ్ ట్రంప్‌కు మొదటి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్, ఆర్థిక సమస్యలు, ట్రంప్ విధానాలపై అసంతృప్తి కారణంగా ఓటర్లు డెమొక్రట్ల వైపు మొగ్గు చూపారు. ఈ ఎన్నికలు ట్రంప్ రెండో టర్మ్ ప్రారంభానికి మొదటి పెద్ద టెస్ట్‌గా మారాయి. వర్జీనియాలో డెమొక్రట్ అబిగెయిల్ స్పాన్‌బర్గర్ రిపబ్లికన్ విన్సమ్ ఎర్ల్-సియర్స్‌ను ఓడించి గెలిచి, వర్జీనియా చరిత్రలో మొదటి మహిళా గవర్నర్‌గా చరిత్ర సృష్టించింది. ఓటర్లు ఫెడరల్ వర్క్‌ఫోర్స్ లేఆవుట్లు, షట్‌డౌన్ ప్రభావాలపై ఆగ్రహం చూపారు. న్యూ జెర్సీలో కూడా డెమొక్రట్ మికీ షెరిల్ ట్రంప్ ఎండోర్స్‌మెంట్ పొందిన రిపబ్లికన్ జాక్ సియాటరెల్లిని ఓడించారు. 1961 తర్వాత మొదటిసారి ఒకే పార్టీ మూడు వరుసగా గవర్నర్ పదవులు దక్కించుకుంది. షెరిల్ రెండో మహిళా గవర్నర్‌గా రికార్డు సృష్టించారు. న్యూయార్క్ సిటీ మేయర్ రేసులో డెమొక్రట్ జోరాన్ మమ్దానీ ఇండిపెండెంట్ ఫార్మర్ గవర్నర్ ఆండ్రూ కుమో, రిపబ్లికన్ కర్టిస్ స్లివాను ఓడించి గెలిచారు. ట్రంప్ ఈ ఫలితాలను సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శించారు. న్యూయార్క్ మమ్దానీ విజయాన్ని "డిసాస్టర్" అని, బ్యాలెట్ ప్రాసెస్‌ను "స్కామ్" అని పిలిచారు. ట్రంప్ తన హోమ్ టౌన్‌లో ఈ ఓటమి తీవ్రంగా తీసుకుని, ఫెడరల్ ఫండింగ్ ఉపసంహరించుకుని, సిటీని టేకోవర్ చేస్తానని హెచ్చరించారు. డెమొక్రట్ లీడర్లు ఈ విజయాన్ని "ట్రంప్ అజెండాపై పెద్ద ఓటమి"గా చూస్తున్నారు. మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా భవిష్యత్ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. ఓటర్లు ఎకానమీ, లివింగ్ కాస్ట్‌లు, హౌసింగ్, ఫెడరల్ కట్స్‌పై ఆందోళన వ్యక్తం చేసిన వైనం ఓటింగ్ లో బయటపడింది. వచ్చే ఏడాది అమెరికాలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఫలితాల ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని ట్రంప్ భయపడుతున్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

-మొదటిపేజీ తరువాయి


ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రగతి నివేదికను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఓటమి భయంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు రేవంత్ సిద్ధమా? అంటూ ఆయన సవాల్ విసిరారు.

### రేవంత్ ప్రభుత్వం గుంతలైనా పూడ్చిందా?

కేసీఆర్ హయాంలో ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కొత్తగా ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టిందని.. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో 3వేల నుంచి 7.5 వేల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరిగిందని.. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు.

### గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం..

కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్



దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

### కేసీఆర్ పాలనలో ప్రజారోగ్యానికి పెద్దపీట

ఎస్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. కోవిడ్‌లో రూ.14కోట్లతో వ్యాక్సిన్లు వేశామని, బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్యాన్ని చేరువ చేశామన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు.

### 204 గురుకులాలు ఏర్పాటు చేశాం


పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు.

### రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలి..

బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లోని ప్రతీ ఇంటికీ ప్రగతి ప్రస్థాన నివేదికను పంపిస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు. రేషన్‌కార్డుల పంపిణీని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కువ ప్రచారం చేయలేదని, కాంగ్రెస్ అభివృద్ధి చేయలేక రేషన్‌కార్డులు ఇచ్చామని ప్రచారం చేశారన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిపై, కాంగ్రెస్ అభివృద్ధికి చర్చకు సిద్ధమా? టైమ్, ప్లేస్ చెబితే ఎక్కడికైనా వస్తామన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ సెంటర్, అసెంబ్లీ, గాంధీభవన్ ఎక్కడికి రమ్మన్నా వస్తామని.. చర్చకు సిద్ధమా ? అంటూ సవాల్ విసిరారు కేటీఆర్.

# ఆ రోడ్డే డేంజర్...
# ఆరేళ్లలో 200 మంది పైగా మృతి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. వాస్తవానికి ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదం కొత్తదేమి కాదు. ఎందుకంటే ఈ రోడ్డు అత్యంత డేంజర్. ఆ జిల్లాలోనే కాదు.. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ఇది పేరుపొందింది. ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదాలలో 200 మంది దుర్మరణం చెందారు. 600 మంది తీవ్రంగా గాయపడ్డారు. వాస్తవానికి ఈ రోడ్డు ఇలా ఎందుకు మారిందంటే..జాతీయ రహదారి 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది . అయితే ఈ రోడ్డుకు రెండు వైపులా కూడా చెట్లు విపరీతంగా ఉన్నాయి. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వడం లేదు. అందువల్లే ఈ రోడ్డు నిర్మాణానికి అంతరాయం ఏర్పడుతోంది. హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి 163(ఇది చేవెళ్ల వికారాబాద్ తాండూరు రూట్) పై గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్లు అత్యంత ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు షార్ప్ బెండ్స్ ప్రమాదకరంగా ఉంటాయి. ఈ రోడ్డు మీద ఓవర్ లోడ్ టిప్పర్లు నిత్యం వెళ్తూనే ఉంటాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రతినెల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. సోమవారం నాటి రోడ్డు ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇక గత ఏడాది డిసెంబర్ 2న ఆలూరు గేటు వద్ద ఓ లారీ కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారుల మీదకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చూస్తుండగానే చనిపోయారు. పదిమంది అత్యంత తీవ్రంగా గాయపడ్డారు. అంతకంటే ముందు రోజు ఇదే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మీర్జాగూడ గేటు దగ్గర ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు.ఇదే ఏడాది ఆగస్టు 26న








చేవెళ్ల బస్సు స్టాండ్ దగ్గర సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం చెందారు. పరిగి, రంగాపూర్ రహదారిలో ఆగి ఉన్న లారీని పెళ్లి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇక సోమవారం జరిగిన ప్రమాదంలో 20 మంది స్పాట్ లోనే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2018 నుంచి ఇప్పటివరకు జరిగిన అనేక ప్రమాదాలలో 200 మంది చనిపోయారు. దాదాపు 600 మంది గాయపడ్డారు. గాయపడిన వారు మొత్తం దివ్యాంగులుగా మారిపోయారు.ఈ రోడ్డు మొత్తం సింగల్ లైన్ లోనే ఉంటుంది. దీనిని నాలుగు వరుసలుగా నిర్మించాలని 2021 లోనే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కోరారు. ఈ రోడ్డు నిర్మాణానికి రేవంత్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. అయితే ఇక్కడి రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులకు అడ్డంకులు సృష్టించారు. ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. రోడ్డు ఇరుకుగా ఉండటం వల్లే సోమవారం రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదాల్లో 20 మంది చనిపోయారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతోపాటు పదిమంది పురుషులు.. 9 మంది మహిళలు ఉన్నారు. అందులో ఒక చిన్నారి కూడా ఉండడం అత్యంత విషాదం.

# భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

**హైదరాబాద్ :** వరుస రోడ్డు ప్రమాదాలు ప్రయాణికులను హడలెత్తిస్తున్నాయి. కొన్ని నెలల కిందట వరుస రైళ్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆ తరువాత విమాన ప్రమాదాల వంతు అయింది. తాజాగా ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీ బస్సులు వరుస రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది వరకు చనిపోయారు. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో టిప్పర్ లారీ ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఏపీలో, తెలంగాణలో పలు చోట్ల మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై జబ్బార్ ట్రావెల్స్‌కు చెందిన ఓ బస్సు, ఐచర్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, దామాజిపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స



నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారుకరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీకున్నాయి. తిమ్మాపూర్ మండలం రేణుకుంట బ్రిడ్జి వద్ద మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు జిల్లాలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. లింగపాలెం మండలం జూబ్లీనగర్ దగ్గర భారతి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం శివారు జూబ్లీ నగర్ టర్నింగ్లో భారతి ట్రావెల్ బస్సు కంట్రోల్ కోల్పోవడంతో ఒక్కసారిగా బోల్తాపడినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన బస్సును క్రేన్ సహాయంతో పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు. నల్గొండ జిల్లాలో అద్దంకి, నార్కట్ పల్లి హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక వైపు నుంచి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది వరకు ఉన్నారని సమాచారం.

## జోరు.. టాప్ గేరు!

-మొదటిపేజీ తరువాయి

తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును దక్కించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదునైన విమర్శనాస్త్రాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

### మాస్ క్యాంపెయిన్‌పై దృష్టి..

ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రచార శైలికి భిన్నంగా బీజేపీ ముందుకెళుతోంది. ప్రత్యర్థి పార్టీలు కార్నర్ మీటింగ్, రోడ్ షో అంటూ పెద్దఎత్తున జన సమీకరణ చేస్తుండగా, బీజేపీ నేరుగా కాలనీల్లో ఓటర్ల ఇంటికి పాదయాత్రగా వెళుతోంది. బీజేపీ 50 మంది స్టార్ క్యాంపెయినర్లతో జాబితా విడుదల చేసింది. కార్పెట్ బాంబింగ్ అంటూ కొత్త తరహా ప్రచారానికి తెరతీసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాత్రం జన సమీకరణకు మొగ్గుచూపుతున్నాయి. కార్నర్ మీటింగ్‌లు, ఇంటింటి ప్రచారంతో నాయకులు బస్తీల్లో కలియదిరుగుతున్నారు.

### పేరుకు పెద్దదే అయినా..

పేరుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం అయినా ఆ రాజసం ఆ ప్రాంతంలో కనిపించదు. బస్తీల్లో గుంతలుగా మారిన అంతర్గత రహదారులు, పొంగుతున్న మురుగు నీటి పారుదల వ్యవస్థ, వెలగని విద్యుత్తు లైట్లు, పార్కులు, ఫుట్ పాత్‌ల ఆక్రమణలపై విమర్శణాస్త్రాలు సంధిస్తున్నాయి. ఈ పాపం మీదంటే మీదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరినొకరు నిందిస్తుండగా, ఈ దుస్థితికి ఆ రెండు పార్టీలే కారణమంటూ బీజేపీ వాదిస్తోంది. ఈసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామంటోంది.

### ఆ ముగ్గురే కీలకం..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మూడు ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్‌లో కేటీఆర్ ప్రచార బాధ్యతలను తీసుకున్నారు. ఇతర నేతలంతా కాలనీల్లో పర్యటిస్తున్నారు. ఎన్నికల వ్యూహాలు, జన సమీకరణ, ఎక్కడ మీటింగ్ ఏర్పాటు చేయాలి, ఎవరెవరిని గెస్ట్‌లుగా పిలవాలి తదితర అంశాలన్నీ ఆయా నేతలు చూస్తున్నారు. పార్టీ అభ్యర్థిని విజయ తీరాలకు చేర్చే బాధ్యతలను తమ భుజాలపై వేసుకున్నారు.

## దేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఇదే

-మొదటిపేజీ తరువాయి

ఇవి వృక్షజాలం, నేల, సేంద్రియ పదార్థాలతో ఏర్పడినవి. ప్రపంచంలోనే ఏకైక తేలియాడే జాతీయ ఉద్యానవనం ఇదే కావడం విశేషం. అట్లాగే మణిపూర్ రాష్ట్ర జంతువు సంగై జింక, ఈ లోక్ తక్ సరస్సు నివాస స్థలం కూడా. ఈ సరస్సులో 100 కంటే ఎక్కువ రకాల పక్షులు, 200 కంటే ఎక్కువ రకాల జల వృక్షాలు ఇక్కడ ఉన్నాయి. స్థానిక ప్రజలకు ఈ మంచినీటి సరస్సు జీవనాధారం. నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం ఈ సరస్సును ఉపయోగిస్తారు. వేలాది మంది మత్స్యకారులు, రైతులు ఈ సరస్సుపైనే ఆధారపడుతున్నారు. లోక్తక్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ 105 మెగావాట్లు, ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.వాస్తానికి వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ పర్యాటక కేంద్రమని, మణిపూర్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అధికారులు కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ సరస్సు అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలను పంపాలని కేంద్రంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అనంతరం చుర్ చాంద్ పూర్ జిల్లా అభివృద్ధి, స్థానిక సమస్యలపై స్థానిక జిల్లా కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కరం కోసం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రం, రాజధాని వరకు రవాణా సౌకర్యం లేదని, ప్రధానంగా దీనిపై దృష్టి సారించాలని అధికారులు కోరారు. చుర్ చాంద్ పూర్ సహా మణిపూర్ అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోందని, తగిన ప్రతిపాదనలు పంపితే తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు తాకట్టు

-మొదటిపేజీ తరువాయి

3 నెలలైనా స్పందించలేదు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు. భాజపా, గులాబీ పార్టీల మధ్య ఒప్పందం లేకుంటే ఎందుకు అనుమతివ్వరు? భాజపాలో ఆ పార్టీ విలీనం అయ్యే పరిస్థితి ఉంది. ఈ విషయంపై గతంలోనే కవిత చెప్పారు. ఆ రెండు పార్టీల కుమ్మక్కుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా మార్చారు" అని సీఎం విమర్శలు చేశారు.

## 'మా డిమాండ్లు పరిష్కరించే వరకు కళాశాలల బంద్ కొనసాగిస్తాం'

### తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు

**హైదరాబాద్:** తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. "జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంత వేధిస్తున్నా భరించాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోంది. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తాం" అని అన్నారు.

## అందుకే మంత్రి పదవి రాలేదు

-మొదటిపేజీ తరువాయి



సక్రమంగా నిర్వహించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు బాధ్యతలు అప్పగించినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. "గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాం. తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత అభివృద్ధి జరగలేదు. గత ప్రభుత్వ హయాంలో పనికిరాని పథకాల వల్ల తెలంగాణ ప్రజలపై భారాన్ని మోపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు 7వేల కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అందరికి తెలుసు.. ఉన్న పథకాలను ఇంప్లిమెంట్ చేసేందుకు ప్రణాళికలు వేస్తామ"ని సుదర్శన్ రెడ్డి అన్నారు. అంతకుముందు తన కార్యాలయంలో కుటుంబ సభ్యులతో సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు. కాగా, మంత్రి వర్గంలో చోటు ఆశించి భంగపడ్డ సుదర్శన్‌రెడ్డితో పాటు కె. ప్రేంసాగర్‌రావులకు కేబినెట్ హోదాతో ప్రభుత్వం సరిపెట్టింది. ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత అప్పగిస్తూ.. సుదర్శన్‌రెడ్డిని సలహాదారుగా నియమించింది. పౌరసరఫరాల సంస్థ చైర్మన్ పదవిని ప్రేంసాగర్‌రావుకు కట్టబెట్టింది. మరోవైపు కొత్తగా మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న అజహరుద్దీన్‌కు మైనారిటీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

# వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభం ఏర్పాటుకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం





**రాజేంద్రనగర్,నవంబర్05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వాంబే కాలంలో వీరాంజనేయస్వామి ధ్వజస్తంభము నవగ్రహల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి,ని ఆహ్వాన పత్రిక అందజేశారు. మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డిలకు ఎస్.వెంకటేష్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... ధ్వజస్తంభం ఏర్పాటుకు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు.ఈ మేరకు సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి,లను ఆహ్వానించామన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డిలు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,బాంబేకాలనీకి చెందిన పలువురు ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సిహెచ్. నరసింహా,హనుమంత్ రెడ్డి కృష్ణారెడ్డి జగన్నాథరెడ్డి జగన్,శేఖర్ పూర్ణచందర్ మహేష్ బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం

**మంత్రి శ్రీధర్ బాబు**

**రాజేంద్రనగర్,నవంబర్05(సూర్యరేఖ)** పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ,రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టి అమలు చేయడం జరుగుతుందని వివరించారు.బుధవారం మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మంఖాల్ అండ్ 2848 నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు అలాట్మెంట్,పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.గతంలో కోర్టు కేసు ఉండటం వలన మంఖాల్–మంఖాల్– డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఆగిపోయిందని కోర్టులో కేసు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవడం జరిగిందని పెండింగ్ లో ఉన్న 2848 మందికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించడం జరుగుతుందని తెలిపారు.



నిజమైన ఇల్లు లేని నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేర్చే ఉద్దేశంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించి డబల్ బెడ్ రూమ్ లె ఇండ్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ప్రభుత్వానికి,జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చాంప్లానాయక్ కందుకూరు ఆర్డీఓ కే.జగదీశ్వర్ రెడ్డి,సంబంధిత అధికారులు,జిల్లా నాయకులు కేఎల్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# హద్దుమీరిన నిర్లక్ష్యం ప్రమాదం

విశాలమైన మన దేశంలో రోడ్డు ప్రమాదాలు జరగడం సహజమే.. అయినా కానీ ఆయా ప్రమాదాలకు కారణాలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి రోడ్డు, డ్రైవింగ్ సంబంధిత కారణాలు, ఇక రెండవది వ్యవస్థీకృత లోపాల మూలాన జరిగే యాక్సిడెంట్స్. దీనికి ప్రధానంగా వ్యవస్థలలో ఉన్న లోపాలే కారణం. రోడ్డు డ్రైవింగ్ కారణాలలో అతివేగం డ్రైవర్ల సమన్వయ లోపంలో రాత్రి వేళ డ్రైవర్లు నిద్రమత్తులో ఉండడం వంటివి ప్రధానంగా కనిపిస్తాయి. కర్నూలు ఘటనలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన తర్వాత డ్రైవర్ వెంటనే బస్సును ఆపకపోవడం, చిన్న ప్రమాదంగా భావించడం కూడా తీవ్రతను పెంచింది. ఆ బస్సు ప్రమాదం, అక్కడ జరిగిన అగ్నిప్రమాదం రాష్ట్రంలోనే కాక, దేశవ్యాప్తంగా రవాణా భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. రాత్రివేళ జరిగిన ఈ ఘోర ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమై, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. రోడ్డు ప్రమాదాల కంటే కూడా బస్సు అగ్నిప్రమాదాలు మరింత ఎక్కువ ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయి. సాధారణంగా బస్సు ప్రమాదాలకు అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రధాన కారణాలు అవుతుంటాయి. అయితే, కర్నూలు ఘటనలో బస్సు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల ప్రమాదం మొదలైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల ఇంధన ట్యాంక్ దెబ్బతిని, డీజిల్ రోడ్డుపై చిందడం, ఇంజిన్ వేడితో నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ చిన్న ప్రమాదమే ఇంతటి ఘోర విషాదంగా మారడానికి అనేక భద్రతా లోపాలు కారణమయ్యాయి. అత్యవసర ద్వారాలు పనిచేయకపోవడం, అద్దాలు పగలగొట్టే హ్యామర్‌లు అందుబాటులో లేకపోవడం, బస్సులో ఖాళీ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఉండడం వంటి నిర్లక్ష్యాలు మంటల నుండి ప్రయాణికులు తప్పించుకునే అవకాశాన్ని పూర్తిగా లేకుండా చేశాయి. వాహన లోపాలకు వస్తే, ఇక్కడ ట్రావెల్స్ యాజమాన్యం బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా లగేజీ క్యాబిన్‌లో అధిక సంఖ్యలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర సులభంగా అంటు కునే పదార్థాలను రవాణా చేయడం మంటల తీవ్రతను పెంచింది. ముఖ్యంగా, లిథియం బ్యాటరీలు అధిక వేడికి పేలిపోవడం వల్ల మంటలు వేగంగా ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌కు వ్యాపించాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు పనిచేయకపోవడం, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ లేక పోవడం అనేది స్పష్టమైన భద్రతా నియమాల ఉల్లంఘన. ఈ నిర్లక్ష్యానికి




ట్రావెల్స్ యజమానులే మొదటి బాధ్యులు. అంతేకాకుండా రవాణా శాఖ అధికారులు కూడా తగిన తనిఖీలు చేయకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వాహ నాలను రోడ్లపై తిరగడానికి అను మతించడం వల్ల వారు కూడా పరోక్షంగా బాధ్యత వహించాలి. ద్విచక్ర వాహనాలను నడిపేవారికి హెల్మెట్ లేకపోతే ఫైన్ వేసే అధికారులకు ఇటువంటి సరైన పర్మిట్లు లేని బస్సులు కనిపించవా? అన్నదే సామాన్యుని మదిలో మెదులుతున్న ప్రశ్న ! ఇప్పటికైనా వారు కళ్లు తెరిచి హడావుడి చెకింగ్‌లు కాకుండా సరైన పర్మిట్లు లేని బస్సులపై కొరడా ఝుళిపించాలి. రోడ్లపై పెట్రోలింగ్ పెంచాలి. కర్నూలు బస్సు దుర్ఘటన కేవలం ఒక రోడ్డు ప్రమాదం కాదు, ఇది మన రవాణా వ్యవస్థలోని లోపాలను, నియం త్రణ లేమిని, లాభాపేక్షతో కూడిన నిర్లక్ష్యాన్ని చూపించే ఒక హెచ్చరిక. నిండు ప్రాణాలను బలిగొన్న ఈ విషాదం నుండి మనం గుణపాఠం నేర్చుకోవాలి. కేవలం దర్యాప్తు నివేదికలు సమర్పించడం కాకుండా, ప్రభుత్వాలు, రవాణా శాఖ అధికారులు, ట్రావెల్స్ యాజమాన్యాలు కలిసి కట్టుగా చిత్తశుద్ధితో పనిచేసి భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలి. ప్రతి పౌరుడి ప్రాణం విలువైంది. ఇకపై ఇటువంటి విషాదాలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం తక్షణ కర్తవ్యం. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం మీర్జాగుడ వద్ద జరిగిన తాజా ఘటనలో ఆర్టీసీ బస్సును కంకర లోడు టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో బస్సు కుడి వైపు పూర్తిగా నుజ్జునుజ్జయింది. బస్సులో 70 మంది ప్రయాణి కులున్నారు. కంకర కింద ఇరుక్కుపోయి 24 మంది మృతి చెందారు. టిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడి కక్కడే మృతిచెందారు. ఈ మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగులు. పేరుకే ఆర్టీసీ బస్సే అయినా, ప్రైవేట్ బస్సును లీజుకు తీసుకున్నారని సమాచారం. ఎట్లా ఈ పరిస్థితి మారేది? బయటికి వెళ్లిన వాళ్లు ఇక తిరిగి వస్తారనే నమ్మకం పూర్తిగా నశించిపోతూ ఉంది. మళ్లీ మళ్లీ అదే మాట..'ఇక్కడ కుక్కల ప్రాణాలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదు. సత్యం'.

## ఘనంగా ఏపీ వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల జన్మదిన వేడుకలు..



**అందోల్,నవంబర్5(సూర్యరేఖ)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు అన్నారు.శ్యామల జన్మదినాన్ని పురస్కరించు కొని ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఆమెను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డప్పు రాజు మాట్లాడు తూ..శ్యామల కుటుంబానికి ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా చూడాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కార్మూరు వెంకటరెడ్డి,నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గురునానక్ జీవితం,బోధనలు సర్వ మానవాళికి నిరంతరం ప్రేరణ



**జగిత్యాల :** గురునానక్ జీవితం, ఆయన బోధనలు సర్వ మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురునానక్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతి ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు,సిక్కు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమని అన్నారు. గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ, మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు. శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం, ఆత్మగౌరవంతో జీవించాలనే చింతనను ప్రపంచానికి చాటి చెప్పారని సీఎం కొనియాడారు. గురునానక్ జీవితం, ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్, నారేందులా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్, వేముల దేవ రాజం, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ ,తునికి అంజన్న, చిలుక రాజన్న, బాశెట్టి ప్రభాకర్, ఎడమల వెంకటరెడ్డి, సిరిపురం గంగారం, గణపతి నరేందర్ రాజు, ఆర్ఎస్ఎస్ వీరన్న చిలుక సత్యం, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పాలనలో బ్రహ్మణులకు మంత్రి పదవులు తగ్గలేదు

**హైదరాబాద్ :** పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో బ్రాహ్మణులకు మంత్రి పదవుల్లో అవకాశం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీశాఖ మంత్రిగా అవకాశం ఇచ్చిందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ రాబాబు అన్నారు. శ్రీనగరాకాలనీలోని సత్యాసాయినిగమాగమంలో బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాహ్మణ కార్తీక వనసమారాధన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బ్రాహ్మణులు సంఘటితమై ఉండాలని, ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటానని, ఎన్నికలు వచ్చాయని కాదని, మీకు నా వ్యక్తిత్వం తెలుసు మీ అందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో స్థానిక నేత నవీన్ యాదవ్ పోటీలో ఉన్నాడని, ఆయనపై ప్రతిపక్షాలు దుష్ప్రచారాన్ని చేస్తున్నారని, ఇక్కడ వేదికపై ఉన్న వ్యక్తులకు నవీన్యాదవ్ గురించి తెలుసని, సేవాతత్వం ఉన్న ఉన్నత విలువలు గల వ్యక్తని గుర్తుచేశారు. అభ్యర్థి నవీన్ యాదవ్కు నన్ను ఆశీర్వదించినట్లు మద్దతుగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ గెలుపు తర్వాత మీతో మీటింగ్ పెట్టి మీకు పరిచయంతో పాటు కాంగ్రెస్ మీకు చేసే మంచిని వివరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, మెట్రో ఇండియా అధినేత లక్ష్మీరాజ్యం, సమాఖ్య అధ్యక్షులు సీహెచ్ ప్రభాకరరావు, సెక్రటరీ చంద్రశేఖర్, తులసీ శ్రీనివాస్ పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కార్తీక శోభ శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట



**జగిత్యాల :** జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు శ్రీ మార్కండేయ దేవాలయం, గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, బ్రాహ్మణ విధి హరిహర ఆలయం, విశ్వేశ్వరాలయం, శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయలలో కార్తీక పౌర్ణమి చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో బుధవారం ఉదయాత్ పూర్వం నుంచే భక్తులు, మహిళలు కుటుంబ సమేతంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మహాదేవునికి బిల్వపత్రాలు సమర్పించి, కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణోత్తములకు దీప దానాలు, కూసుమాండధానాలు, సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులచే స్వామివార్ల నామస్మరణతో భజనలతో ఆలయమంతా స్వామి అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మార్మోగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందేసి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవకుమార్, ఫౌండర్స్ గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, మరియు వారి సహోదరులు, మరియు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, అర్చకులు రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, శశాంక శర్మ,, భార్గవ శర్మ, ఆలయ సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు, అధిక సంఖ్యలో మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో మరోసారి గంజాయి బ్యాచ్ వీరంగం






**పార్క్ చేసిన మూడు కార్ల అద్దాలు ధ్వంసం.!**

**రాజేంద్రనగర్,నవంబర్05(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబొడ బస్తీలో పోకిరీల ఆగడాలు మితిమీరి పోతున్నాయి.నిత్యం గంజాయి గ్యాంగ్ రెచ్చిపోతుంది.బుధవారం అర్ధరాత్రి ఎర్రబొడ బస్తీలో మరోసారి గంజాయి మత్తులో యువకుల వీరంగం సృష్టించారు.గంజాయి సేవించి రోడ్డుపై వెళ్తున్న వారిపై దాడులు చేస్తూ రెచ్చిపోయారు. గంజాయి మత్తులో రెచ్చిపోయిన యువకులు పార్క్ చేసిన మూడు మూడు కార్లు అద్దాలు ధ్వంసం చేశారు.కార్ల అద్దాలు ఎందుకు పగలగొట్టారని ప్రశ్నించిన యజమానితో ఈ పొకిరి బ్యాచ్ దురుసుగా ప్రవర్తించింది.ఈ సందర్భంగా నాకు పగలగొట్టాలని అనిపించింది. అందుకే పగలగొట్టాను,ఎక్కువగా మాట్లాడితే కారు మొత్తం తగలబెడతానని గంజాయి గ్యాంగ్ బెదిరింపులకు దిగింది.ఇక,అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ హల్ చల్ చేశారు.కారు మొత్తం ధ్వంసం చేస్తానని దిక్కున్నచోట చెప్పుకో అని గంజాయి బ్యాచ్ బెదిరింపులకు పాల్పడింది. మహిళలతోనూ అసభ్య ప్రవర్తిస్తున్నారని,వెకిలి సైగలతో మహిళలను ఇబ్బందులకు గురిచేయడంతో స్థానికులు ఆవేదనకు గురయ్యారు. స్థానికంగా తాగుబోతులు గంజాయ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరాయని ఈ ఘటనకు వారే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీంతో ఈ ఘటనపై పోలీసులకు చెప్పగా



స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేస్తేనే వస్తామని ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో వింత సమాధానం ఇచ్చారని ఇక పోలీసుల తీరుపై ఎర్రబొడ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు కాకుండా నాయకులు అడ్డుపడుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అయితే, ఎర్రబొడలో బీరప్పగుడి మెట్లపై మద్యం సేవించి అక్కడే బీర్ బాటిల్స్ ను ఈ గంజాయి బ్యాచ్ పడేసింది.ఈ విషయంపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. గతంలో కూడా అదే ప్రాంతంలో పలుమార్లు వీళ్లు రెచ్చిపోయారు. పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారు. వెకిలి చేష్టలతో మహిళలు యువతులకు వేధింపులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా డీసీపీ యోగేష్ గౌతమ్ ఈ విషయంలో దృష్టి సారించి నిర్లక్ష్యం వహించిన పోలీసులతో పాటు గంజాయి బ్యాచ్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి తగ్గిన ఆదరణ..

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం..**

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,నవంబర్05(సూర్యరేఖ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ తగ్గుతుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందడం తథ్యమన్నారు.ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్నారని వివరించారు. ప్రధానంగా నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట డివిజన్ బూత్ నంబర్ 24నుండి30 వరకు బాధ్యతలను నిర్వహిస్తున్న యువనాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్,ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,షేక్ ఆరీఫ్ యాలాలకిరణ్ ఎం.బాబురావు స్థానిక నాయకులు మల్లికార్జున్,రవికుమార్,ఫయాజ్ విగ్నేష్ వాసవి స్వప్న అంకమ్మ రాధిక పుష్ప అశోక్ రేఖా ప్రభు వెంకటేశ్ రాములు కృష్ణా యాదగిరి,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి ఆధ్యాత్మిక శోభ

**శివాలయాల్లో కార్తిక పౌర్ణమి ప్రత్యేక పూజలు..**



**ధన్వాడ,నవంబర్05(సూర్యరేఖ)** ధన్వాడ మండలంలో శివాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.కార్తిక శోభతో ఆలయాలు కళకళలాడాయి.కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నాలు ఆచరించి,ప్రత్యేక పూజలు చేశారు.ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు.గువ్వలపల్లి కొండన్న ఉమదేవి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాలాభిషేకం చేస్తూ పూజలు నిర్వహించారు.కార్తీక మాసంలో 365 వత్తుల దీపం వెలిగించడం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసినంత పుణ్యం లభిస్తుందని ఆలయ అర్చకులు పటేల్ నరసింహులు తెలిపారు.ఈ దీపాన్ని సంవత్సర దీపం అని కూడా పిలుస్తారని వెల్లడించారు.ఇది జ్ఞానానికి,లక్ష్మీ కటాక్షానికి,పాప నివారణకు,మోక్ష ప్రాప్తికి దోహదపడుతుందని విశ్వసిస్తారు.ఉద్యోగ వ్యాపార రీత్యా ప్రతిరోజూ దీపం వెలిగించలేని వారికి ఇది అనుకూలమైనది. పౌర్ణమి నాడు శివకేశవుల నామాలను జపిస్తూ, ఆవు నెయ్యి,నువ్వుల నూనెతో ఈ దీపాన్ని వెలిగిస్తారని తెలిపారు.ఈ ఆలయంలో 16 సంవత్సరాల నుండి ప్రతి కార్తీక మాసంలో 2116 దీపాలు వెలిగిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలో ధన్వాడ విద్యార్థికి గోల్డ్ మెడల్





**ధన్వాడ,నవంబర్05(సూర్యరేఖ)**హర్యానా రాష్ట్రం పానిపట్ జిల్లాలో జరిగిన జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలో ధన్వాడ విద్యార్థి ప్రతిభ కనబరిచారు. 69వ రెజ్లింగ్ పోటీలో ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థి గీత పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు.అక్కడ జరిగిన రెజ్లింగ్ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పలువురు విద్యార్థిని అభినందించారు.గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ధన్వాడలో పలువురు విద్యార్థిని అభినందించారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని సాయిబాబానగర్ కి చెందిన తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో ఈమె గాయపడి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్న ఈమెను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి హాస్పిటల్ లో అయ్యేఖర్చు ప్రభుత్వం కట్టే విధంగా చేయడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు



తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,ప్రసాద్ గౌడ్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## శిథిల వ్యవస్థకు చేరుకున్న సబ్ స్టేషన్ కార్యాలయం..



**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం శిథిలవస్థకు చేరుకుంది.వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు గది మొత్తం ఉరవడం జరుగుతుందని ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు.ఈ భవనం1991అప్పటి ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్మించిన భవనం నిర్మించి 34 సంవత్సరాలు అవుతుందన్నారు.ఈ భవనం పూర్తిగా శిథిలావస్థలోకి మారిందని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కొత్త భవనం మంజూరు అయ్యేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలీసులపై దాడి చేసిన ఇద్దరు రిమాండ్..




**బెల్లంపల్లి,నవంబర్05(సూర్యరేఖ)** బుధకలాన్ గ్రామంలో గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా జరిగిన గొడవలో పోలీసులపై దాడి చేసిన ఇద్దరిని తాళ్లగురిజాల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.సెప్టెంబర్ 6న రాత్రి 11.30 గంటల సమయంలో బుధకలాన్‌లో గణేశ్ నిమజ్జనం జరుగుతుండగా గొడవ జరుగుతోందని సమాచారం అందడంతో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నంలో కానిస్టేబుల్ శివశంకర్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను చింతకుంట్ల గణేష్, చింతకుంట్ల మహేష్,రాజం కుమారులు,బుధకలాన్ గ్రామంగా గుర్తించారు.బుధకలాన్‌లో దాగి ఉన్న వారిని బుధవారం ఉదయం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు.పోలీసులు హెచ్చరిస్తూ ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించినా,పోలీసులపై దాడులకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని. తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి..



**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)**మండల కేంద్రం ఏర్పడి 10ఏళ్లు కావస్తున్న మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లేకపోవడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులు రామాయంపేట సిద్దిపేట,కామారెడ్డి,జిల్లాలోని కాలేజీలోకి వెళ్లే పరిస్థితి నెలకొంది.ఈ మేరకు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాన్ని అందించారు.దీంతో ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించి మండలానికి ప్రభుత్వ కాలేజీ మంజూరు కృషి చేస్తామని తెలిపారు.

## ఆన్ లైన్ లో రూ.45 వేలు పోగొట్టుకున్న యువతి..




ఎస్ఐ రాజేష్

**నిజాంపేట,నవంబర్5 (సూర్యరేఖ)**ఆన్ లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజాంపేట ఎస్ఐరాజేష్ అన్నారు.ఈమేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడెం మౌనిక ఫోన్ లో ఇంస్టాగ్రామ్ చూస్తుండగా అందులో వచ్చిన ఫేక్ లింకును క్లిక్ చేయడం ఆమె ఫోన్ లో నుండి రూ.45 వేలు పోగొట్టుకోవడం జరిగిందన్నారు.సెల్ ఫోన్ లో సంబంధం లేని లింకులను బెట్టింగ్ యాప్,ల జోలికి పోవద్దని మండల ప్రజలకు ఎస్ఐ రాజేష్ సూచించారు.

# మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వుగుర్తుపై వేసి బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించండి



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్05(సూర్యరేఖ)**జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి చిహ్నం కమలం పువ్వు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ లంగర్ హౌస్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డి.శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జిల్లా సెక్రెటరీ ఉప్పరి పాండు,అనంత కృష్ణ,కట్టా నర్సింగ్ రావు కళ్యాణి,ఆమంచి శ్రీకాంత్,లతో కలసి జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ఎల్లారెడ్డిగూడ బూత్ నంబర్ 185లోని ప్రాంతాలల్లో ఇంటింటికి వెళ్లి లంకల దీపక్ రెడ్డి గెలుపుకై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డి.శ్రీకాంత్ రావు మాట్లాడుతూ...దేశంలోని అన్ని వర్గాల ప్రజలకి న్యాయం చేస్తూ అందరికి అభివృద్ధి,సంక్షేమం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ నిర్మాణం దిశగా దూసుకుపోతున్న బిజెపికి ప్రతీ ఒక్కరూ మద్దతుగా నిలవాలని,మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి






**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం,నవంబర్05(సూర్యరేఖ)**కొల్చారం మండల పరిధిలోని సంగయ్యపేట గ్రామా పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు.జిల్లాలో ఇప్పటివరకు 34,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా! లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు.ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ కొనసాగుతున్న లక్ష దీపోత్సవం





**నాలుగవ రోజు శ్రీవల్లి శ్రీదేవసేన సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం..**

**బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనాలు,సూక్తులు**

**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి,కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నాల్గోవ రోజు మొదటగా దీపారాధనతో ప్రారంభమై,శ్రీవల్లి శ్రీదేవసేన సహిత, శ్రీసుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం భారత తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనా సూక్తులు, సనాతన ధర్మ గురించి నేటి పిల్లలకు పెద్దలు నేర్పించాల్సిన విద్యాబుద్ధులను వివరించారు.
అదేవిధంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్రీరామశర్మ అనుగ్రహభాషణం ద్వారా కార్తీక మాస దీపం గురించి వివరించి ఈ దీపోత్సవ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్రాభిషేకం,భస్మ లింగార్చన, అదేవిధంగా మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి.తదుపరి పిల్ల,పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భగయత్ వాసులు, మహిళలు,అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు పొందారు.

## సోమాజిగూడలో కేటీఆర్ రోడ్ షోకు భారీ స్పందన..

**బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)** సోమాజిగూడలో మంగళవారం రాత్రి కేటీఆర్ రోడ్ షోలో కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కారు నమూనాను అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ... కేటీఆర్ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కేటీఆర్ రోడ్డ షోకు స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన విషయాన్ని ప్రజలను అడ్డంగా మోసం చేసిన విషయాన్ని డిజిటల్ స్క్రీన్,ల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న విషయాన్ని ప్రజలు ప్రశంసిస్తున్నారని అన్నారు.ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునీతని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు చెప్తున్నారని పేర్కొన్నారు.

## బడుగు బలహీనవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

**మిత్ర కృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్05(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవబోతున్నారని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీసేల్ మాజీ చైర్మన్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ) అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర కృష్ణ మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మూడు నెలల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువస్తుందని అన్నారు.స్థానికంగా ఉండే వారైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటేసి,కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని మిత్ర కృష్ణ కోరారు.ప్రచారం అంతటా కాంగ్రెస్ నినాదాలతో మారుమ్రోగగా స్థానికులు పార్టీకి మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ ప్రజలు ఐక్యంగా నిలబడి హృదయ పూర్వకంగా ఓటు వేయాలని,తోటి వారితో వేయించాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపు నిచ్చారు.

## అభివృద్ధికి నోచుకోని బొమ్మనుపాడు గ్రామం.?

**గత 25సంవత్సరాలుగా బీసీ కాలనీలో కరువైన అభివృద్ధి పనులు..**



**నారాయణపేట,నవంబర్05(సూర్యరేఖ)**నారాయణపేట మండలం బొమ్మనుపాడు గ్రామంలో గత 25 సంవత్సరాలుగా బీసీ కాలనీలో అభివృద్ధికి నోచుకోకపోవడం,కనీస సౌకర్యాలకు కరువైన దుస్థితి నెలకొంది.చెత్త చెదారం,కంపచెట్లు,మురికి కాలువలతో,గ్రామంలో100 కుటుంబాలు నివసిస్తున్న అభివృద్ధి పనులు పట్టించుకోలేదు.గత సర్పంచులు, ఎంపీటీసీలు,ఆగ్రామంలో గతఐదు సంవత్సరాల కిందట వైస్ ఎంపీపీగా పనిచేసిన చరిత్ర గ్రామానికి ఉంది.రాజకీయంగా పోటీతత్వం ఉన్న అభివృద్ధిలో మాత్రం ఆమడదూరంలో బొమ్మనపాడు గ్రామం ఉంది.ఎన్నికలు వస్తే పదవుల కోసం లక్షలు ఖర్చు చేసే రాజకీయ నాయకులు ఉన్నారు,కానీ గ్రామం అభివృద్ధికి చేసే నాయలు లేక పోవడానికి ఆ గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారం కోసం పాలకులు అది చేస్తాం,ఇది చేస్తామని,గొప్పలు చెప్పే నాయకులు తప్ప గ్రామం అభివృద్ధిని పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యేకు ప్రస్తుత స్థానికఎమ్మెల్యేకు,జిల్లా కలెక్టర్ కు తమ సమస్యలను వివరించిన మా గ్రామ సమస్య లను పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.22 లక్షల నిధులు ఉన్న గ్రామం అభివృద్ధి చెందడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ముఖ్యంగా బీసీ కాలనీలో రోడ్ దాటాలంటే మురికి కాలువ,కంపచెట్లు అడవి లాంటి ప్రాంతంగా మారిపో యింది,కాబట్టి ఇప్పటికైనా ఎమ్మెల్యే, గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## కొచ్చేరువు తాండలో మూడవత్ కమ్లి కన్నుమూత..

**గంగానాయక్ తాండ యూత్ అసోసియేషన్ సానుభూతి నిధి అందజేత..**



**రామాయంపేట,నవంబర్05(సూర్యరేఖ)** కొచ్చేరువు తాండకు చెందిన మూడవత్ కమ్లి(బాల్య భార్య)అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు.ఆమె మరణవార్త తెలిసిన వెంటనే ఔరంగాబాద్ గంగానాయక్ తాండ యూత్ అసోసియేషన్ సభ్యులు సానుభూతిగా స్పందించారు.దహన కార్యక్రమాల కోసం కమ్లి మనవడు మూడవత్ భాస్కర్‌కు రూ.3100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎన్.సూర్య,ఉపాధ్యక్షుడు డి.రాజు, యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్థులు మూడవత్ కమ్లి మరణంపై సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.



**నాగల్ గిద్ద,నవంబర్05(సూర్యరేఖ)** కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన నాగల్ గిద్ద మండలం శివాలయంతోపాటు కరస్ గుత్తి పాండురంగ ఆలయాల్లో భక్తులు ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు దీపాలను వెలిగించారు అనంతరం భజన కార్యక్రమాలు చేపట్టారు

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం..



**నారాయణపేట,నవంబర్05(సూర్యరేఖ)**నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా నేడు క్యాన్సర్ వంటి అతి భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు.నిజ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించాలని సంకల్పంతో పతాంజలి యోగ సమితి సభ్యులు వివిధ రకాలైన శుభకార్యాలకు వెళ్ళినప్పుడు సొంతంగ స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి కొని భోజనం చేస్తూ చాలామందికి ఆదర్శంగా ఉంటున్నారు.ప్లాస్టిక్ నివారణ తగ్గిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ తెలియజేశారు.

## రేషన్ వినియోగదారులకు పర్యావరణ రహిత సంచుల పంపిణీ..



**మందమర్రి,నవంబర్05(సూర్యరేఖ)** రేషన్ వినియోగదారులకు సన్న బియ్యం సరఫరాతో పాటు పర్యావరణ అనుకూల (ప్లాస్టిక్ రహితం) సంచులు కూడా పంపిణీ చేస్తున్నామని,ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పథకం అమలుకు ఉదాహరణగా పరిగణించబడుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అన్నారు.బుధవారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో రేషన్ దుకాణం వద్ద లబ్ధి దారులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో పాటు ప్లాస్టిక్ రహిత సంచులను కాంగ్రెస్ నాయకులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా గందె రాంచందర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని, పేద ప్రజలకు మంచి నాణ్యత కలిగిన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నారని,ఒక్క రేషన్ కార్డ్ కి ఒకటి మాత్రమే సంచి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.25 కిలోల వరకు బియ్యం తీసుకోవడానికి ఈ సంచులు రూపొందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కామెర బాలయ్య,పెద్దాల రాజయ్య,సంపత్ రావు,కొప్పుల రాములు,దుర్గం సుధాకర్,రామటెంకి తిరుపతి, ఉప్పులపు భూమయ్య,సిద్ధం భూమేష్,దుర్గం తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు







**కల్లూరు,నవంబర్05(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వీరబ్రహ్మేంద్ర నగరంలో శ్రీశ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి సన్నిధిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివునికి రుద్రాభిషేకం,పంచమృతాలతో అభిషేకం, బిల్వాభిషేకం,హోమం ఏకువ జామున మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు తూముల శ్రీనివాసచారి,ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి లక్కినేని రఘు,బానోత్ కృష్ణ,కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ సమీపంలో కాశ్మీర్ మహాపుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కల్లూరు మండల ఇన్స్పెక్టర్ జి. హరిత పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 365 జ్యోతులు వెలిగించారు.పలు గ్రామల ప్రజలు ఏకువ జామున శివ నామం జపిస్తూ ఆలయంలో రుద్రాభిషేకం పంచామృతాలతో అభిషేకం,జ్యోతులు వెలిగించారు. కల్లూరులోని కనకగిరి మహాపుణ్యక్షేత్రంలో తెల్లవారుజామున నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజాలు నిర్వహించి, అభిషేకాలు,జ్యోతులు వెలిగించి శివ నామం స్మరిస్తూ పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలాతోరణం నిర్వహించి 365 వొత్తులను వెలిగించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సూపర్వైజర్ ఎస్వి.డి.ప్రసాద్, ఆలయ పూజారి సురేష్ శర్మ,తదితరులు పాల్గొన్నారు

# నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన







**పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)** నేర్ధం బాలయ్య,భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్,ఉప్పల్ నియోజకవర్గం జేఏసీ నాయకులు ఉద్యమకారులు నేర్ధం భాస్కర్ గౌడ్,ట్రస్టు ప్రతినిధి డాక్టర్ నేర్ధం మనుష్ గౌడ్,ఫ్యామిలీ ఆధ్వర్యంలో బుధవారం చిలుకానగర్ లోని నోవిటల్ బెంటిక్ హాల్ వద్ద మేగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచిత పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేశారు. హోమియో మెడిసిన్స్ ఉచితంగా అందించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ సభ్యులు,కుల సంఘాలు కాలనీ సంఘాల ప్రతినిధులు అంబటి జగదీష్,శ్రీనివాస్ వెంకటేష్,శ్రవణ్,గజ్జల సత్యరాజ్ గౌడ్,పల్లె నర్సింగ్ రావు,ఈరెల్లి రవీందర్ రెడ్డి,పిట్టల నరేష్, బజారు జగన్నాథ్ గౌడ్,నరసింహ సుధాకర్, బాబు కోహెడ ప్రసాద్,బాల్ రెడ్డి మోహన్ కేశవ్,సుమన్ మొహేన్ కేశవ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్**





**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఎస్.వి.నగర్ కాలనీలో సిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి.ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి మందుముల పరమేశ్వర రెడ్డి సహకారంతో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొని సిఎం నిధులతో పనులు ప్రారంభించారు.జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కొద్ది సంవత్సరాలుగా నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు విన్నపం మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...మల్లాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వినగర్ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,నవంబర్05(సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా,హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్గాలు కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో కిటకిటలాడిన ఆలయాలు





**ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..**

**నిజాంపేట,నవంబర్05(సూర్యరేఖ)**కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల వ్యాప్తంగా శివాలయాలు శివస్మరణతో కిటకిటలాడాయి.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక హనుమాన్ దేవాలయంలో బుధవారం గ్రామ పురోహితులు వేలేటి విశ్వేశ్వరశర్మ ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ పవిత్రమైన కార్తీక మాసం శివకేశవులకు ఎంతో అత్యంత ప్రీతికరమైనటు వంటి పండుగ అని ఈ కార్తీక మాసంలో అభిషేకప్రియుడైనటువంటి ఆ శివునికి పూజలు అందిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. అలాగే కార్తీక మాసంలో ముత్తయిదు మహిళలు ధాత్రినారాయణ,తులసి కళ్యాణం చేసి 365 ఒత్తుల దీపాన్ని వెలిగించడం కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఆ పరమేశ్వరుని,కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మండల ప్రజలందరికీ కార్తీకమాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు వర్ష, ఉమారాణి,రుక్మిణి,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను తొలగించేందుకు యాజమాన్యంతో కుమ్మక్కైన గెలిచిన సంఘాలు

**150 మస్టర్ల నిబంధనను పెడచెవిన పెట్టిన గుర్తింపు సంఘం..**
**సిఐటియూ నాయకులు**



**మందమర్రి,నవంబర్05(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులను విధుల్లోంచి శాశ్వతంగా తొలగించేందుకు యాజమాన్యంతో గెలిచిన సంఘాలు కుమ్మక్కయ్యాయని సిఐటియూ నాయకులు ఆరోపించారు.బుధవారం కాసిపేట2గని పై నిర్వహించిన ద్వార సమావేశానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్. వెంకటస్వామి,అల్లి రాజేందర్,లు హాజరై మాట్లాడారు.పాలసీ విధానమైన ఒప్పందాలను సింగరేణి యాజమాన్యంతో చర్చించడానికి చైర్మెన్,తో మార్చి నెలలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గైర్హాజరును తగ్గించడానికి 150 మస్టర్ల నిబంధన విధిస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి ముందు ప్రస్తావించినా ఆరోజు స్పందించకపోవడం వలన నేడు యాజమాన్యం ఈ సర్కులర్లను తీసుకువచ్చిందని మండిపడ్డారు.ఇందులో 150 మస్టర్లే కాకుండా 190 చేయకపోయినా చార్జీషిట్ ఇచ్చే విధంగా ఉన్న విధానాన్ని వెనక్కు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇటీవల పత్రికల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ చెప్పి కార్మికుల నుండి వస్తున్న వ్యతిరేకతను గమనించి ఇప్పుడు వ్యతిరేకించడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని కార్మికులు గమనించాలన్నారు.ఒక నెలలో 16/20 మస్టర్లు లేకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెబుతున్న అధికారులు అన్ని నెలలు సక్రమంగా చేసిన ఒక నెల విధులు సరిగ్గా నిర్వహించకపోయిన వారికి కౌన్సిలింగ్,కు రావడం వలన మనోవేదనకు గురవుతారని యాజమాన్యం ఈ విషయంపై పునరాలోచించాలన్నారు.ముఖ్యంగా గెలిచిన సంఘం నాయకులు జనరల్ షిఫ్ట్,లలో ఉంటూ గనులలోకి దిగకుండా ఉండడం విజిలెన్స్ అధికారులకు కనబడడం లేదని,వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.గత నెలలో చైర్మన్ వద్ద జరిగే స్ట్రక్చర్ సమావేశంలో అపరిష్కృత సమస్యలను ప్రస్తావించకుండా బహిష్కరించి రావడం మూలంగానే సమస్యలు పెండింగ్ ఉన్నాయని వాటి వల్ల కార్మికుల్లో వ్యతిరేకత రావద్దని,ఇప్పుడు ధర్నాల పేరుతో ముందుకు రావడం సరైనది కాదని,ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై పోరాటానికి పిలుపునివ్వాలని సూచించారు. యాజమాన్యమిచ్చే ప్రతి సర్కులర్ తమ గొప్ప అని చెప్పుకుంటున్న ఏఐటియుసి నాయకులు మైనింగ్ స్టాఫ్ కు వన్ టైం సెటిల్మెంట్ కింద ఇచ్చిన సూటబుల్ జాబ్ సర్కులర్,డిస్మిస్ చేయడానికి యాజమాన్యం తాజాగా తీసుకువచ్చిన సర్కులర్ ను తమ గొప్ప అని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు.కోడ్ ఆఫ్ డిసిప్లెన్ లో గెలిచిన సంఘం కూడా గేటు మీటింగ్లో పెట్టవద్దని ఉన్నదని ఈ విషయం అధికారులు గమనించాలని కేవలం సిఐటియు సమావేశాలు పెట్టినప్పుడే గేటు మీటింగ్లు మైక్ సెట్,లు వేయడానికి అత్యుత్సాహం చూపుతున్న కొందరు అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని గెలిచిన సంఘం కూడా మైక్ పట్టుకొని గేటు మీటింగ్ నిర్వహించకూడదని కూడా డిస్టేన్లో ఉన్నదన్న సంగతి గుర్తుంచుకోవాలని సూచించారు. చలికాలం వచ్చినప్పటికీ కార్మికులకు ఇప్పటి వరకు గరం కోట్లు ఇవ్వలేదని,నాణ్యతలేని చేతిగ్లౌజులు ఇస్తుంటే ప్రశ్నిస్తే ఎక్కడ గనులలోకి దిగమంటారోనని గెలిచిన సంఘం నాయకులు పక్కకు వెళుతున్నారని,పైగా ప్రతిపక్ష యూనియన్ కు చెందిన కార్యకర్తలను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్,నామాని సురేష్ వి.సాగర్ పంబాల హనుమంతు,కటకం రమేష్ డి.గోపాలకృష్ణ విద్యాసాగర్,రాజ్ కుమార్, అనిల్ హరీష్ శరన్ శివ పి.శరణ్,కమలాకర్,గని కార్మికులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం ద్వారా మానవజాతికి శాశ్వత శాంతి




**పూజారి డింగరి కృష్ణ కాంతాచార్యులు,పట్టణ ఎస్సై రాజశేఖర్**

**మందమర్రి,నవంబర్05(సూర్యరేఖ)**సనాతన ధర్మం ద్వారా మానవజాతికి శాశ్వత శాంతి, ఆనందం సాధ్యమయ్యే విద్యా మార్గాన్ని అందిస్తుందని పంచముఖి హనుమాన్ ఆలయ పూజారి డింగరి కృష్ణ కాంతాచార్యులు,పట్టణ ఎస్సై రాజశేఖర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు,లు కోరారు.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్రకు ముందు పంచముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సనాతన ధర్మాన్ని పాటిస్తూ,ప్రతి మనిషి తనలోని స్వార్థం,ఈర్ష్య, ద్వేషాలను మానుకొని స్వచ్ఛమైన చిత్తంతో ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని కోరారు. ప్రతి ఒక్కరు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ,సనాతన ధర్మాన్ని పాటిస్తూ,ఆధ్యాత్మికత వైపు నడుస్తూ,భక్తి భావాన్ని పెంపొందించుకుని సనాతన ధర్మాన్ని ఆచరించాలని కోరారు. భగవంతుని ఆరాధన ధ్యానం మనస్సును శాంతింపజేయడం ద్వారా భక్తి భావం పెరిగిపోతుందని సనాతన ధర్మం ద్వారా మానవజాతికి శాశ్వత శాంతి,ఆనందం, సాధ్యమయ్యే విద్యా మార్గాన్ని అందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు భగవద్గీత ప్రస్తకాలను,పండ్లను పంపిణీ చేసి పాదయాత్ర బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామటెంకి దుర్గరాజ్, మార్త కుమార స్వామి,చెలిమేటి చంద్రమౌళి,కొలేటి శివప్రసాద్,లతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు

## ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపుతో,ప్రజా సేవకు మార్గం సుగమం..

**ఠాకూర్ హీరో సింగ్.**



**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్ 05(సూర్యరేఖ)** తెలంగాణలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులకు ఎన్నికలలో పోటీ చేయడానికి ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్డినెన్స్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలపదం శుభసూచకమని భారతీయ జనతా పార్టీ అనుబంధ యువ మోర్చా గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ హీరో సింగ్ అన్నారు.ఈ సందర్భంగా ఠాకూర్ హీరో సింగ్ మాట్లాడుతూ...ఇద్దరు పిల్లల నిబంధన1995 నుంచి అమల్లో ఉన్న ఈ చట్టం ప్రకారం,ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే పోటీకి అనర్హులుగా పరిగణించేవారని,ప్రజా సేవ చేసేందుకు పోటీ చేయాలనుకునే వారికీ నిబంధన అడ్డంకిగా ఉండేదని అన్నారు.తాజా నిర్ణయంతో పంచాయతీ, ఎంపీటీసీ,జడ్పీటీసీ,పురపాలక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారూ పోటీ చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ చేయనుంది.దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుందని,దీంతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు మార్గం సుగమం అవుతుందని ఠాకూర్ హీరో సింగ్ పేర్కొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు అందజేత.



**నారాయణపేట,నవంబర్05 (సూర్యరేఖ)** నర్వ మండలం,కల్వాల గ్రామానికి చెందిన కాజా హుస్సేన్ అనే లబ్ధిదారులకి ముఖ్యమంత్రి సహాయ నిధి,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ చేతుల మీదుగా లబ్ధిదారునీకి చెక్కుఅందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కుని అందజేయడం జరిగింది.

## ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు అనేక ఇబ్బందులు..

**ఆట పోటీలో వెళ్లేందుకు మహాలక్ష్మి బస్సే దిక్కు**

**కౌల్చారం,నవంబర్05(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌల్చారంలోని ఎస్సి రిజర్వేషన్ గురుకుల పాఠశాల విద్యార్థినీలకు ఇంతకుముందు వివిధ పోటీల్లో వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి టీచర్ల సంరక్షణలో జాగ్రత్తగా వెళ్లి తీసుకువచ్చేవారు.ఇటీవల ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో అందరికీ మహాలక్ష్మి ఫ్రీ బస్సు ఎలా వెళ్తున్నారు.మీరు కూడా ఆపదయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు రావడంతో ఒకేసారి 100 మంది విద్యార్థులు రావడంతో బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.25 మందికి ఒక టీచర్ చొప్పున తరలిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతి తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.ఇటీవల రాష్ట్రంలో అక్కడకక్కడ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.అందరిలాగా మహాలక్ష్మి పథకంలో కాకుండా మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు..




**కౌల్చారం,నవంబర్05 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కౌల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున దీపారాధన నిర్వ హించారు.మహిళలు రావి చెట్టు గజ స్తంభం దగ్గర భక్తులు దీపాలను వెలిగించి తమ భక్తి భావాలను చాటుకున్నారు. అనంతరం భక్తులు శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపాలను వెలిగించడం ద్వారా తమ కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తులు ప్రగాఢ నమ్మకం.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పోలీసు వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు..బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దు





సీపీ వీసీ సజ్జనర్.

**నాంపల్లి, హైద్రాబాద్,నవంబర్05(సూర్యరేఖ)** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియంలో సీనియర్ పోలీస్ అధికారులు ఎస్హెచ్వోలతో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ...విధి నిర్వహణలో బేసిక్ పోలీసింగ్ ను మరవొద్దని,కోర్ పోలీసింగ్ ను సమర్ధవంతంగా నిర్వర్తిస్తే నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని,పోలీసు వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని,విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతల నిర్వహణ,నేరాల నియంత్రణ దర్యాప్తు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ టెక్నాలజీ అడాప్షన్,మానవ వనరుల నిర్వహణ తదితర అంశాల ప్రాధాన్యతను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతే ధ్యేయంగా మెరుగైన పోలీసింగ్ చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి కూడా 100 శాతం తమ బాధ్యతను నిబద్దత,క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. సిబ్బందిని కేవలం ఒకే పనికి పరిమితం చేయొద్దని, అన్ని విభాగాల్లోనూ ప్రావీణ్యం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వృత్తిని ఉద్యోగాన్ని ప్రేమిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వివరించారు.తమ పరిధిలో జరిగే విషయాలకు హెచ్ హెచ్ఓలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో కొన్ని కేసుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తమ దృష్టికి వచ్చిందని,ఆయా కేసులను మళ్లీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పోలీసింగ్ జాబ్ అనేది అనేక సవాళ్లతో కూడుకుని ఉంటుంది,వాటన్నింటిని అధిగమిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ముందుకు వెళ్లాలన్నారు.అన్ని కేసులను రోటిన్ గా తీసుకోవద్దని,ప్రతి చిన్న నేరాన్ని కూడా సమగ్రంగా దర్యాప్తు చేయాలని తెలిపారు.చిన్న చిన్న నేరాలకు చెక్ పెట్టకుంటే భవిష్యత్లో అది పెద్ద నేరానికి దారి తీసే ప్రమాదం ఉంటుందని సూచించారు.ప్రతి కేసును సాంకేతికంగా అన్ని కోణాల్లో విశ్లేషణ చేయాలని వీసీ సజ్జనర్ అన్నారు.దర్యాప్తును వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతికత ఏఐ వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.దేశంలోనే తెలంగాణ,హైదరాబాద్ పోలీసులకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని,దానిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీ వీసీ సజ్జనర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు సీపీ(క్రైమ్స్)ఎం.శ్రీనివాస్,ఐపీఎస్ జాయింట్ సీపీ(లాఅండ్ఆర్డర్)తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్,జాయింట్ సీపీ (అడ్మిన్)జె.పరిమళ హానా నూతన్ ఐపీఎస్,డీసీపీ(డీడీ)ఎన్.శ్వేత ఐపీఎస్ డీసీపీ(స్పెషల్ బ్రాంచ్)కె.అపూర్వారావు ఐపీఎస్ తో పాటు అన్ని జోన్ల డీసీపీలు పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక పోటీలు





తమ ప్రతిభను ప్రదర్శించి కోల్ ఇండియాలో రాణించాలి..

జిఎం రాధాకృష్ణా చేతుల మీదుగా బహుమతులను ప్రధానం..

**మందమర్రి,నవంబర్05(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగుల ఆనందం,సామాజిక ఐక్యత పెరుగుదల కోసం కళాకారులకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,తమ ప్రతిభను ప్రదర్శించి కోల్ ఇండియాలో రాణించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు.వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ (కల్చరల్)ఆధ్వర్యంలో 2025-26సంవత్సరానికి గాను ఏరియాలోని సింగరేణి సీఈఆర్ క్లబ్ లో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక పోటీలు బుధవారం ముగిసాయి. 21సాంస్కృతిక కళలతో రెండు రోజుల పాటు కొనసాగిన పోటీలకు 11ఏరియాల నుండి 250 మంది సింగరేణి కళాకారులు పాల్గొన్నారు.ఇందులో నృత్యం,గీతం, హ్యూమరస్ స్కిట్ భజన గజల్ కూచిపూడి, భరతనాట్యం వంటి విభిన్న అంశాలపై పోటీలు నిర్వహించారు. సింగరేణి ఉద్యోగుల కళా ప్రదర్శనలు ఆధ్యాంతం వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన



బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ ఏరియా ఉన్నతాధికారులు,యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ... సింగరేణి కళాకారులు క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో సాంస్కృత కార్యక్రమాల్లో రాణించి,సింగరేణి ఖ్యాతిని చాటాలని తెలిపారు.సింగరేణి యాజమాన్యం కార్మికుల ఉద్యోగుల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య శారీరక మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని హర్ష్యం వ్యక్తం చేశారు. గెలుపొందిన కళాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి,సింగరేణికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మందమర్రి బెల్లంపల్లి ఏరియా ఎన్.శ్రీనివాస్ బృందం ఫోక్ డాన్స్ లో మొదటి బహుమతి గెలుపొందడం సంతోషకరమని ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి,సీనియర్ పిఓ ఎం.కార్తీక్,ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి.జాన్ వెస్లీ,సిహెచ్ అశోక్,ఎం. నరేందర్ రెడ్డి,పరస శ్రీనివాస్,హెచ్.రమేష్,ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ,అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు,కళాకారులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పదిమందికి ప్రాణం పోసిన నారెడ్డి భూపతిరెడ్డి

మరణంలోనూ ఆదర్శం..

అవయవదానాలు చేసిన భూపతిరెడ్డి కుమారుడు నవాజ్ రెడ్డి

**మేడ్చల్,నవంబర్05(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గత వారం 44వ జాతీయ రహదారిపై ఆకస్మికంగా రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం నారెడ్డి భూపతి రెడ్డి మరణించారని మృతుని కుమారుడు నారెడ్డి నవాజ్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా నారెడ్డి నవాజ్ రెడ్డి మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదానికి గురైన తన తండ్రి భూపతిరెడ్డి మరణించిన అనంతరం అవయవాలు దానం చేసి తన తండ్రి మరణంలోనూ పదిమందికి ప్రాణం పోసి ఆదర్శనంగా నిలిచారని తెలిపారు.

కోసమేరుపు..



44వ జాతీయ రహదారి విస్తరణ పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో తన తండ్రిలాగ చాలా మంది ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని రాజకీయ నాయకులు ప్రతిపక్షాల నాయకులు, అధికారులు,పోలీసులు జాతీయ రహదారి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## ఆ దృశ్యం చూస్తే గుండె బరువెక్కిపోతుంది



**ఒక ప్రమాదం**

చిరునవ్వులని,కలలని,కుటుంబాలని
ఒక్క క్షణంలో చిదిమేసిన విపత్తు.19 మరణాలు
అంటే19 ప్రాణాలు కాదు,19 కుటుంబాల శ్వాసనే ఆపేసిన నిశ్శబ్దం..
ఇదిగో గుండె లోతుల్లోంచి వచ్చే బాధాకరమైన నా భావం..

**"19 ప్రాణాలు,19 శూన్యాలు"**

ఉదయాన్నే బయలుదేరిన కలల బండీ,
సంధ్యలోకానికే చేరిపోయింది.మధ్యలో ఒక ఝలక్..
శబ్దం ఒక్కటి..శాంతి మరణించింది.
రహదారి రక్తం తాగింది,లోహం మనుషుల్ని మింగింది,కన్నీటి వాసన గాలి మీద తేలుతూ తిరిగింది.

**-19 ప్రాణాలు..**

ఎదురుచూస్తున్న19 ఇళ్లు,చిరునవ్వు కోసం ఎదురుచూసిన ముఖాలు ఇప్పుడు రోదనగా మారాయి.ఒక వీధి..ఒక గ్రామం..ఒక మండలం,
ఒక్క రాత్రిలో శ్మశానంగా మారింది.
తల్లి చేతుల్లో మిగిలింది.చప్పుడుచేయని బొమ్మ,
తండ్రి గుండెల్లో మిగిలింది.తిరిగి రానని తెలిసిన ఆవేదన..లక్షల నీళ్లు తాగిన నది కూడా
ఈ కన్నీటి ముందు మౌనమైంది..
శవాలు వెళ్లే శబ్దం హృదయాన్ని గుండ్రంగా కోస్తోంది.

**-తెలియదు ఎవరి తప్పు**

తెలియదు ఎందుకు ఇలా జరిగిందో..
కానీ తెలుసుకున్నాం ఒక్కటి..మనిషి జీవితం
ఒక క్షణపు ప్రయాణమే.
ఈ19 ప్రాణాల ఆత్మలు శాంతి నిద్ర పట్టాలి,
వారి కుటుంబాల కన్నీరు.

**-ఒకరోజైనా ఆగాలి..**

ఆకాశంలో ఒక నక్షత్రం వెలిగితే
దానికి కింద 19 నీడల నెమ్మదైన నడక..
అవి వెళ్లిపోయాయి,కానీ
అవి చేసిన శూన్యం
లోకానికంతా భారమైంది.

-కరణం శివానంద్
సిఐడి హైదరాబాద్

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..



**రాజన్నసిరిసిల్ల జిల్లా,నవంబర్05(సూర్యరేఖ)** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమి గరుడ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేణుగోపాల స్వామి రథోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డి,పల్లవి ప్రభాకర్,నెవూరి నరసింహారెడ్డి,నంది నరేష్,పారిపెల్లి సంజీవ రెడ్డి,పారిపేల్లి విజయ్ కృష్ణారెడ్డి,పాత్రికేయులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రైవేట్ కళాశాలల సమ్మెబాట..



**మంచిర్యాల,నవంబర్05(సూర్యరేఖ)** ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన సమ్మెబాట పట్టాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయనందుకు గాను రాష్ట్రంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫతి) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయిఈ మేరకు బుధవారం స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్థానికంగా లేకపోవడంతో ఆయన పీఏ శ్రీధర్ కి మంచిర్యాల జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్య సభ్యులు సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాలు మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సివి రామన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గడిపల్లి నర్సయ్య,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్వి రమణ, మిమ్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు, డైరెక్టర్ శ్రీధర్,వివేకవర్ధిని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, శ్రీహర్ష డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి,వాగ్దేవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ రాజు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు ఎకరాకు 30వేల నష్ట పరిహారం ఇవ్వాలని రైతుల డిమాండ్





**సామాజిక కార్యకర్త హెచ్.నరసింహ ఆధ్వర్యంలో నిరసన దీక్ష..**

**నారాయణపేట,నవంబర్05(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,ఊట్కూరు మండలం,బిజ్వార్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర బుధవారం రైతులు పత్తి పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలని నిరసన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది రైతులు అధిక వర్షాల కారణంగ పత్తి పంట తీవ్రంగా నష్టపోయారని,కావున ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... పత్తి,వరి,మొక్క జొన్న రైతులు అధిక వర్షాల వల్ల చాలా నష్టపోయారని తెలిపారు.నారాయణపేట జిల్లాలో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు కేవలం నాలుగు నుండి ఐదు క్వింటాళ్ల పత్తిమాత్రమే వస్తుందని తెలిపారు. స్వయంగా బుధవారం కేంద్ర ఆర్థిక,గణాంకాశాఖ డైరెక్టరేట్ నివేదిక ప్రకారం పత్తి దిగుబడి తగ్గిందని నివేదిక జారీ చేశారు.ఈ నివేదికనే రైతులు నష్టపోయారని తెలుపుతుంది. కావున పత్తి పంటకు ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు.అదే విధంగా 20 వరకు తేమ శాతం ఉన్న పత్తిని మద్దతు ధరకు సీసీఐ ద్వారా కొనే విధంగ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎకరాకు కొత్తగా7క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటాం అనే నిబంధన ఎత్తివేసి12 క్వింటాళ్ల పత్తి కొనాలని కోరారు.వరి పంటలు నిరంతరంగ కురుస్తున్న వర్షాలకు భూమిపై వాలి వరి మొలకలు వస్తున్నాయని,వరి పంట మొత్తం నీటిలో మురిగిపోతున్నాయని తెలిపారు. సంబంధిత వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వరి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, కేంద్ర వ్యవ సాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌ హాన్ సీసీఐ ఎండి లలిత్ కుమార్ గుప్తాకు ఆదేశాలు జారీ చేసి రైతులకు పూట కోక కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టకుండా ఆదేశాలు జారీచేయాలని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా ఉండటం కోసం వాతావరణ ఆధారిత పంట బీమా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి బీజేపీ నాయకులు,రైతులు రాఘవేంద్ర నాగిరెడ్డి హన్మంతు చిన్న నర్సింహా ఆంజనేయులు గుడిసె రాజు అశోక్ రాజప్ప తులసీదాస్ తిరుపతి వెంకటప్ప వడెప్ప బడే సాబ్ నరేష్ ఆశప్ప రాజమురి తదితరులు మద్దతు తెలిపారు.

# నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవం

**అందరికీ సమాన న్యాయం..**
**డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతిగౌడ్.**

**నారాయణపేట,నవంబర్05(సూర్యరేఖ)** న్యాయ సేవా సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ వింధ్యా నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ పళ్ళ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతిగౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...సమాజంలోని పేద బలహీన వర్గాల కు సహాయం మరియు మద్దతు అందించడానికి 1987లో చట్టపరమైన సేవల అధికారుల చట్టంప్రారంభ మైన జ్ఞాప కార్థం భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా న్యాయ సేవల అధికారులు నిర్వహించే వివిధ ప్రచా రాలు కార్యక్రమాలద్వారా ముఖ్యంగా అణగారిన బలహీన వర్గాలకు,ఉచిత న్యాయ సహాయం లభ్యత గురించి అవగాహన పెంచడానికి



న్యాయం కోసం సమాన ప్రాప్యతను ప్రోత్సహించడానికి ఉపయోగించ బడుతుంది. చట్టపరమైన సేవల అధికారుల పని తీరును పర్యవేక్షించడానికి ఇలా సంస్థలు స్థాపించబడ్డాయని ప్రజలకు తెలియజేయడం జరిగింది.2023లో నారాయపేట జిల్లాలో జిల్లా కోర్ట్ ప్రాంగణంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ(డిఎల్ ఎస్ ఏ) ఏర్పాటు చెయ్యడం జరిగింది.వివిధరకాల ఏడి ఆర్ విధానాలు ఆర్బిట్రేషన్,రాజీ,న్యాయ పరిష్కారం లోక్ అదాలత్ లేదా మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కారంతో సహా నేర బాధితులకు పరిహారం అందించడం. గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం.పేద



వారికీ కోసం ఎలాంటి పీజు లేకుండా ఉచిత న్యాయవాదిని పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతిగౌడ్, మున్సిపల్ ఆధికారులు మహమ్మద్ అజీమ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,నవంబర్05(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కేటీఆర్ రోడ్ షో పాల్గొని ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభించిందన్నారు.కారు గుర్తుకే ఓటు వేస్తామని మహిళలు,ప్రజలు తెలపడం జరిగిందన్నారు. కేసీఆర్ హాయాంలో తమకు పెన్షన్ లభించిందని కేసీఆర్ కిట్టు లభించిందని కళ్యాణ లక్ష్మి రూపంలో రూ.లక్ష 16 వేల రూపాయలు వ్యవసాయానికి రైతుబంధు ఎరువులు ఇచ్చాడని,తాము అడగకుండానే అన్ని చేసిన కేసీఆర్‌కు తమ మద్దతు ఉంటుందని,కారు



గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, పేదలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అందరికీ తెలిసిందే అన్నారు. సంక్షేమం,అభివృద్ధి, శాంతి మళ్లీ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలి.కారు గుర్తుకే ఓటు వేయాలి.జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగించాలంటే మాగంటి గోపీనాథ్ సేవలను కొనసాగించడానికి, మాగంటి సునీత గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ యాదవ్ ఈర్లపల్లి ప్రవీణ్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5లక్షల ఎల్ఓసి నియామక పత్రం అందజేసిన మంత్రి



**నారాయణపేట,నవంబర్05(సూర్యరేఖ)**నర్వమండలం,పాతర్ చేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువు నరసప్పకు రూ.5 లక్షల ఎల్ఓసి నియామక పత్రం వారి కుమారునికి తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్,గ్రామ అధ్యక్షులు లంకాల మహేష్,జిల్లా నాయకులు బొలు బండ వెంకటేష్,మండల ఎస్సీఅధ్యక్షులు వెంకటయ్య,గ్రామ సీనియర్ నాయకులు రాములు, శ్రీనివాసులుగౌడ్ బాలరాజ్ నరసింహులు కొండన్న మన్యం,ఏర్పుల ఆంజనేయులు వెంకటేష్ కమ్మరి శ్రీను,పసుల నరసింహులు,మెకానిక్ రాము రాఘవేందర్ గౌడ్,రాము,సంజీవ,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## నోరు తెరుచుకున్న కచ్చా మోరి మన్వాల్,ఎవరి ప్రాణాలను బాలి తీసుకొంటోందో.?



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్05(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ మున్సిపల్ కార్యాలయం పరిధిలోని ప్రాంతంలో కచ్చా మోరి మన్వాల్ ప్రజల ప్రాణాలను హరించడానికి ఎదురు చూస్తోంది .కుల్సుమ్ పుర ఆర్యసమాజ్ ప్రాంతంలోని ఆశీర్వఖానా ఎదురుగ కచ్చామోరి మన్వాల్ కవర్ తొలగించి ఉంచడం వల్ల ఎప్పుడు,ఏరూపంలో ఎవరికీ ప్రమాదం జరుగుతుందో,ఎవరి ప్రాణాలను తీసుకొంటుందో తెలీని పరిస్థితి నెలకొంది.నగరంలో ఇన్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్న గ్రేటర్ మున్సిపల్ శాఖ అధికారుల్లో చలనం లేకుండా పోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సంబంధిత క్రింది స్థాయి అధికారుల నుండి ఉన్నత స్థాయి అధికారులను ఉద్యోగాల నుండి తొలగిస్తే తప్ప వారిలో మార్పు రాదేమో నాని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లక ముందు చర్యలు తీసుకుంటే బాగుంటుందని,అనుకోని సంఘటన జరిగిన తరువాత సానుభూతి దేనికని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు.

## లక్షదీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..





**నర్సాపూర్,నవంబర్ 05 (సూర్యరేఖ)** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ సమీపంలోని రుస్తుంపేట గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహ ఆలయంలో దేవాలయ నిర్వాహకులు శ్రీయోగిరాజ వెంకటస్వామి గురు ఆధ్వర్యంలో ప్రతీ ఏటా కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు.వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సునితారెడ్డి దీపోత్సవ కార్యక్రమానికి హాజరై దేవాలయంలో గోసేవతో పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు,ఆమె వెంట బీఆర్ఎస్ శ్రేణులు పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ సత్యంగౌడ్,షేక్ హుస్సేన్,ప్రసాద్, సూరారం నర్సింలు,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,ఏటూరు శివ కుమార్,ఆనంద్ కుమార్,జ్ఞానేశ్వర్ గుప్త,సుదీప్,పోచయ్య, సేనాధిపతి రవికుమార్,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ టిప్పర్లు...

**మితిమీరిన వేగంతో దూసుకెళ్తున్న టిప్పర్లు..**
**అధిక లోడు కంకర,మొరం తరలింపు..**
**కాలం చెల్లిన,ఫిట్ నెస్ లేని టిప్పర్లే అధికం..**
**అనేక మంది ప్రాణాలు బలిగొంటున్న టిప్పర్లు..**
**మీర్జాగూడ ఘటనతోనైనా సంబంధిత శాఖ అధికారులు మేలుకొంటారా..?**







రవాణాశాఖ అధికారులకు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ వాహన తనిఖీలపై లేకుండాపోయింది.విచ్చలవిడిగా కనీస ప్రమాణాలు,నిబంధనలు పాటించకుండా రోడ్లపై వేగంగా దూసుకెళ్తున్న వాహనాలపై దృష్టి పెట్టడం లేదు.అక్రమ దందాలకు వినియోగిస్తున్న వాహనాలు చేగుంట మండలంలో వందల సంఖ్యలో ఉన్నాయి. ప్రధానంగా అక్రమ మట్టి రవాణ,కంకర, ఇసుక తరలింపులో కాలం చెల్లిన,ఫిట్ నెస్ లేని టిప్పర్లను వాడుతున్నారు. వీటివల్ల అనేక ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. గతంతో పాటు ప్రస్తుతం టిప్పర్ల ప్రమాదాల్లో మరణాలు సంభవించాయి. కొన్ని మాత్రమే కేసులు నమోదు కాగా మరికొన్ని రాజీ కుదుర్చుకుని కేసులు కాకుండా చేసుకున్నారు పలువురు వాహన యజమానులు. నిత్యం వందల సంఖ్యలో కాలం చెల్లిన, ఫిట్ నెస్ లేని టిప్పర్లు,ఇతర గూడ్స్ వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి.

**చేగుంట,నవంబర్05(సూర్యరేఖ)** రవాణాశాఖ అధికారులకు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ వాహన తనిఖీలపై లేకుండా పోయింది. విచ్చలవిడిగా కనీస ప్రమాణాలు,నిబంధనలు పాటించకుండా రోడ్లపై వేగంగా దూసుకెళు న్న వాహనాలపై దృష్టి పెట్టడం లేదు.అక్రమ దందాలకు వినియోగిస్తున్న వాహనాలు చేగుంట మండలంలో వందల సంఖ్యలో ప్రధానంగా అక్రమ మట్టి,కంకర, ఇసుక రవాణతరలింపులో కాలం చెల్లిన,ఫిట్ నెస్ లేని టిప్పర్లను వాడుతున్నారు.వీటివల్ల అనేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.టిప్పర్ల వల్ల, టిప్పర్ల డ్రైవర్లవల్ల అనుకోని ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నాయి.ఇలాంటి ప్రమాదాలలో కొన్ని మాత్రమే కేసులు నమోదు కాగా,మరికొన్ని రాజీ కుదుర్చుకుని కేసులు కాకుండా చేసుకుంటున్నారు వాహన యజమానులు.ఇదిలా ఉంటే నిత్యం వందల సంఖ్యలో కాలం చెల్లిన,ఫిట్నెస్ లేని టిప్పర్లు,ఇతర గూడ్స్ వాహనాలు కాలం చెల్లిన రోడ్లపై తిరుగుతున్న వాహనాలు అనేకం ఉన్నాయి. ఈ వాహనాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఎలాంటి అనుమతులు లేని వాహనాలను సీజ్ చేయాల్సిన రవాణాశాఖ అధికారులు,పోలీసులు తమ పని కానట్లు వదిలేస్తున్నారు.దీంతో అమాయకుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.

### సోమవారం తెల్లవారుజామున 20మంది మృతి..

సోమవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంగ్ రూట్ లో వస్తున్న టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా మృత్యువాత పడ్డారు.ఇలాంటి సంఘటనలు అనేకం జరిగినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే ఇంతటి ఘోరం జరిగింది.ఈ దుర్ఘటనతోనైనా రవాణాశాఖ, పోలీసులు స్పందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

### మట్టి,మొరం,కంకరలో,ఇసుక టిప్పర్ల మోత..

రాత్రి,పగలు తేడా లేకుండా అక్రమ మట్టి,మొరం, కంకర, ఇసుకతరలింపు టిప్పర్ల ద్వార పెద్ద ఎత్తున జరుగుతుంది.ఎక్కువ ట్రిప్పులు కంకర,మట్టి,మొరం తరలించే సమయంలో అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. మండలంలోని చేగుంట రెడ్డిపల్లి,మాసాయిపేట, రామంతాపూర్,బొమ్మరం గ్రామాలలో ప్రధానంగా చీకటి పడగానే మొదలయ్యే టిప్పర్ల మోత తెల్లవారు దాటే వరకు జరుగుతుంది.ఈ అక్రమ మట్టి దందాలో దాదాపుగా సగానికి పైగా టిప్పర్లు కాలం చెల్లినవే.20 ఏళ్లకుపైగా వాడిన టిప్పర్లను మట్టి,ఇసుక మొరం తరలింపుకు వాడుతున్నారు.తక్కువ ధరలకు టిప్పర్లను కొనుగోలు చేసి నామమాత్రం రిపేర్లు చేయించి రోడ్లపై సంబంధిత వాహన యజమానులు తిప్పుతున్నారు.అలాంటి టిప్పర్లకు దాదాపు ఫిట్నెస్ ఉండనే ఉండదు.స్థానిక రవాణాశాఖ అధికారులకు ముడుపులు ముట్టడంతో ఇక వాటి జోలికి రాకుండా ఉండిపోతున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

### పెద్ద ఎత్తున మామూళ్లతో పట్టించుకోని అధికారులు...

మండలంలో నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు అధిక లోడు,అనుమతి లేకుండా కంకర,ఇసుక,మొరంను తరలిస్తుంటారు.కంకర,ఇసుక,మొరం మాఫియా మండలంలో బరితెగించి దందా చేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.అనుమతులు లేకుండా కాలం చెల్లిన,ఫిట్నెస్ లేని టిప్పర్లను వాడుతున్నప్పటికీ సంబంధిత రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనుక పెద్ద ఎత్తున డబ్బులు అందడమేననే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.రవాణశాఖ అధికారులు స్థానిక అధికారులతో పాటు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులకు కూడా కంకర,మొరం విషయంలో మాముళ్లు దండిగానే అందుతున్నాయానే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

### అధిక లోడ్ వాహనాలతో రోడ్లు నాశనం..

కంకర,మట్టి,ఇసుక,మొరం టిప్పర్ వాహనాల్లో అధిక లోడుతో తీసుకెళ్తారు. సామర్థ్యానికి మించి సరుకు తరలించకూడదని నిబంధన ఉంది.ఈ నిబంధనను ఏ ఒక్క వాహనం పాటించడం లేదు.చేగుంట మండలం పరిధిలోని పలు గ్రామాల పరిధిలో గల క్రషర్ల నుంచి అధిక లోడుతో వాహనాలు వెళ్లడంతో రోడ్లన్నీ సర్వ నాశనం అవుతున్నాయి.ప్రభుత్వం రూ. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లన్నీ అనతి కాలంలోనే భారీ గుంతలు పడి నాశనం అవుతున్నాయి.రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నప్పటికీ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. భారీ గుంతల మూలంగా ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాహనదారులు అనేకమంది ప్రమాదాలకు గురై మరణించిన సంఘటనలు ఉన్నాయి.ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు సైతం ప్రమాదానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు కాలం చెల్లిన వాహనాలపై ప్రధానంగా కంకర,మట్టి,ఇసుక,మొరం టిప్పర్లపై దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.లేని పక్షంలో అమాయక ప్రాణాలు బలి కావలసి వస్తుంది

# ఆరనీకుమా.. ఈ దీపం కార్తీక దీపం

**ఆనంద కాంతులతో మెరిసిన కార్తీక పౌర్ణమి..**
**పరమేశ్వరుని దర్శించుకున్న దంపతులు,ప్రజలు**



**మేడ్చల్,నవంబర్05(సూర్యరేఖ)** కార్తీక మాసంలో అతి పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి.కార్తీక పౌర్ణమి రోజు పరమేశ్వరుడిని దర్శించుకుంటే సకల సంపదలు చేకూరుతాయని ప్రజల అపార నమ్మకం.ఆ నమ్మకంతోనే ప్రతి దేవాలయంలో నువ్వుల నూనెతో దీపారాధన చేసి అగ్నితత్వ మాసమైన కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమికి చంద్రుని విశేషంగా ప్రజలు ఆరాధించారు. కార్తీక పౌర్ణమి రోజు చంద్రుని కొలిచిన భక్తులకు మానసిక చైతన్యం కుటుంబ శ్రేయస్సు,సంతాన సౌభాగ్యం ప్రశాంతత ఏర్పడుతుంది. బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని ఆలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు



మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోద పాండుయాదవ్





**రాజేంద్రనగర్,నవంబర్05(సూర్యరేఖ)** ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని పూర్తిగా విశ్వసిస్తున్నారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోద పాండుయాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి రెహమాత్ నగర్ డివిజన్లో బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ రెహమాత్ నగర్ డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ,వారి సమస్యలను తెలుసుకుంటూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.జూబ్లీహిల్స్ ప్రజలతో బిజెపి నాయకులు నేరుగా మమేకమవుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనల్లో జరిగిన అన్యాయాలను ప్రజలకు చేసిన మోసాలను వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అసమర్థతతో పలు బస్తీల్లో చోటుచేసుకున్న సమస్యలను వెనుకబాటును వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు.ఈ పాదయాత్ర ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు ఉత్సాహాన్ని,నమ్మకాన్ని మరింత పెంచిందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేశారు.ఈ సందర్భంగా పాండుయాదవ్ మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలతో విసిగిపోయారన్నారు.ప్రధాని మోడీ నాయకత్వాన్ని విశ్వసిస్తున్న ప్రజలు ఈ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకు ఉత్సాహం చూపుతున్నారని వివరించారు.ఈ ఎన్నికలో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు తప్పకుండా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.


# అనగనగా ఒక రాజు కోసం సింగర్‌గా.. నవీన్ పొలిశెట్టి

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను 2026 జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. కాగా ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



**ప్రీ వెడ్డింగ్ వీడియో..**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్ల ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.




# సుధీర్ బాబు 'జటాధర' నుంచి కొత్త ట్రైలర్

నటుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ %డ% అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించబోతుంది. నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం విడుదలకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా కొత్తగా రిలీజ్ ట్రైలర్‌ను వదిలింది. మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




## మోహన్‌లాల్ కుమారుడి థ్రిల్లర్ సినిమా

మలయాళ స్టార్ మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న చిత్రం డియస్ ఈరే.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ ఈ చిత్రాన్ని నవంబర్ 7న తెలుగులో విడుదల చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ మూవీ కావడంతో తెలుగు ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భూత కాలం', మమ్ముట్టి 'భ్రమ యుగం' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాహుల్ సదాశివన్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు.

# ఆ విషయంలో టాలీవుడ్‌ను చూసి నేర్చుకోండి



బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సుధీర్ బాబు హీరోగా వస్తోన్న జటాధర మూవీతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెడుతోంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సోనాక్షి రోల్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ మూవీ నవంబర్ 7న రిలీజవుతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్లతో బిజీగా ఉన్న బాలీవుడ్ నటి సౌత్ ఇండస్ట్రీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తెలుగు పరిశ్రమలో పనిచేసిన తన అనుభవాన్ని పంచుకుంది. దక్షిణాది సినీ ఇండస్ట్రీని చూసి బాలీవుడ్ కొన్ని విషయాలు నేర్చుకోవాలని సోనాక్షి సిన్హా అభిప్రాయం వ్యక్తం చేసింది. దక్షిణాది సినీ పరిశ్రమలో సమయపాలన పాటిస్తారని తెలిపింది. తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వస్తే సాయంత్రం ఆరు వరకే ఉంటుందని.. ఈ విషయంలో వారిని అభినందించాల్సిందేనని అన్నారు. వారిని చూసి బాలీవుడ్ మేకర్స్ నేర్చుకోవాలని హితవు పలికింది. బాలీవుడ్‌లో అర్ధరాత్రి వరకు షూటింగ్స్ జరుగుతుంటాయని విమర్శించింది. సౌత్‌లా చేయాలంటే క్రమశిక్షణ అవసరమని సోనాక్షి వెల్లడించింది. తెలుగు చిత్ర పరిశ్రమను చూసైనా బాలీవుడ్ మారాలని సలహా ఇచ్చింది. తన మొదటి తెలుగు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ..' స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. ప్రాంతీయ భాషల్లో సినిమాలు చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా. గతంలో నేను (లింగా) ఒక తమిళ సినిమా చేశా. ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో చేశా. ఎల్లప్పుడూ ఇలాంటి చిత్రాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ అంతకు ముందు నా షెడ్యూల్ కుదరక సినిమాలు ఒప్పుకోలేదు' అని చెప్పింది ఆ తర్వాత వర్క్ లైఫ్ ప్రస్తావిస్తూ..' హిందీ, తెలుగు సినిమా పని సంస్కృతిని పోల్చి చూస్తే.. దక్షిణది పరిశ్రమలో సమయపాలన గ్రేట్. అక్కడ పని, లైఫ్ బ్యాలెన్స్ చాలా బాగుంది. ఈ విషయాన్ని వారి నుంచి మనం కచ్చితంగా నేర్చుకోవాల్సిందే. సెట్‌లోని క్రమశిక్షణ తనకు ప్రత్యేకంగా అనిపించింది. ఉదయం తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వెళ్తే.. ఆరు గంటల తర్వాత అస్సలు షూట్ చేయరు. అది నిజంగా చాలా గ్రేట్. ఇక్కడ తెలుగు సినీ పరిశ్రమలో క్రమశిక్షణను అంగీకరించాల్సిన విషయం' అని తెలిపింది. కాగా.. జటాధర మూవీలో ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా కనిపించనుంది.



# వైరలవుతున్న జూనియర్ ఎన్టీఆర్ కొత్త లుక్

దేవర, వార్ 2 సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ అయితే తారక్ తన సినిమా సినిమాకి లుక్‌ని మారుస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల అభిరుచులకు అనుగుణంగా ప్రతి సినిమాకి మేకోవర్ మార్చుకుంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఇప్పటికే వార్ 2 కోసం ప్రత్యేక లుక్‌లో కనిపించిన ఉన్న తారక్.. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో రాబోతున్న డ్రాగన్ ప్రాజెక్ట్ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. ఈ సినిమాలో తారక్ ఎవరు ఉహించని లుక్‌లో కనిపించ బోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ స్టైలిష్ క్రాఫ్, గడ్డం, గాగుల్స్ తో బ్లూ జీన్స్ ట్రౌజర్ వేసుకుని ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా కెమెరాకు ఫోజులిచ్చాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రశాంత్ నీల్ డ్రాగన్ ప్రాజెక్ట్ కోసమే తారక్ ఇంత కష్టపడుతున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,